# అయోధ్య రామాలయ నిర్మాణమే మోడీ పరిపాలనకు నిదర్శనం

**కర్నూలు విద్య, జనవరి 24, ప్రభాతవార్తః** సమాఖ్య స్ఫూర్తికి ఊపిరిల్లు ఊదేందుకు మోడీ సర్వశక్తులు ఒడ్డారు. మోడీ చూపిన తెగువ, పట్టుదల నవ శకానికి నాంది పలు కారు. లక్ష్యసాధన కోసం తనను నమ్ముకున్న భారతీయుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మన భారత ప్రధాని నరేంద్రమోడీ దేనని, నాటి యూపిఏ ప్రభుత్వంలో పెత్తందారితనానికి దుర్విచక్షణకు నేటి ఎన్డీఏ స్వస్తి పలికిందని భారతీయ జనతాపార్టీ రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర చెప్పారు. బుధవారం కర్నూలు నగరంలోని 46వ వార్డు పుష్కరఘాట్ దగ్గర, మదర్ థెరిసా విగ్రహం దగ్గర బిజెపి జెండాను రాఘవేంద్ర ఆవిష్కరించారు. ఈసందర ్భంగా నగరూరు మాట్లాడుతూ సామాజిక వైవిధ్యాన్ని, లౌకిక తత్వాన్ని, అధారిస్తున్న మోడీ మాన వత్వం, సంక్షేమం, ఆత్మగౌరవం సమాన త్వాలకు ప్రాధాన్యత ఇస్తు భారత ప్రధాని నరేంద్రమోడీ పాలన కొనసాగిస్తున్నారని మాట్లాడుతూ ఒకేదేశం, ఒకే ఎన్నిక దేశానికి అవసరమని రాష్ట్రాలు బలంగా ఉంటేనే కేంద్రానికి బలం ఈప్రాథమిక సుత్రాన్ని మరవద్దని చెప్పారు. కర్నూలు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలతి, కార్యదర్శి రజిత, అనిత, జ్యోతి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామాంజనేయులు, కోశాధికారి లోకేశ్వరయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాం యాదవ్ భగత్ శశి కర్నూలు మండల అధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు । నంద్యాల వార్త

25 జనవరి , 2024 గురువారం పేజీలు 4


## అబివృద్ధి పనులను ప్రారంబించిన.. ఎంఎల్ఏ శిల్పా

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి24, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో రూ.3.98 కోట్ల అబివృద్ధి పనులను బుదువారంనాడు శ్రీశైలం నియేజక వర్గం ఎంఎల్ఏ శిల్పాచక్రపాణిరెడ్డి ప్రారంబిం చారు. కాగా క్షేత్రంలో ఓవర్ హెడ్ట్యాంకు,12 చోట్ల వేయబడిని సిసి రోడ్లు,డీజల్ జనరేటర్లను నూతనంగా ప్రారంబించారు. ఈ కార ్యక్రమంలో ఏసి వెంకటేష్, ఈఈలు రామకృష్ణ, మురళీధం రెడ్డి, ఇన్చార్జ్ డిఈఈ సుబ్బారెడ్డి,సంబందింత ఏఈలు,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆడపిల్లను పుట్టనిద్దాం.. చదవనిద్దాం..!

## : జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ డా.సృజన



**బాలికలను పుట్టనిద్దాం, బతకనిద్దాని, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే భావనతో బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఎన్నో వేల సంవత్సరాల క్రితం నుండి మనుషుల ఆలోచనా విధానంలో ఆడపిల్ల అంటే కేవలం బానిసత్వం, బరువుగా చూసే మనస్తత్వం నుండి బయటికి వచ్చే ప్రయత్నాలలో భాగంగానే ఈరోజు జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు..**

**కర్నూలు, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఈరోజు యొక్క ప్రాముఖ్యతను, పునరంకితం అవ్వాల్సిన అవసరాన్ని, రోజు మనం చేసే పోరాటాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరాన్ని బాలికా దినోత్సవం చాటి చెబుతుందన్నారు. అబ్బాయితో పాటు అమ్మాయిలు సమానంగా చదువుకొని, ఆర్థికంగా తన కాళ్ళ మీద తాను నిలబడితే, ప్రతి అమ్మాయి కుటుంబ బాధ్యత తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు నిదర్శనం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళ అని అన్నారు. చదువుకొని తన కాళ్ళ మీద తాను



నిలబడినప్పుడు, ఆర్థిక స్వావలంబన కలిగినప్పుడు తల్లితండ్రుల యోగక్షేమాలను, పిల్లల చదువులను ఆడపిల్ల చూసుకున్న విధంగా కొడుకులు చూసుకోలేరని, ఇంతకు మించిన ఉదాహరణ ఏం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.. అందుకే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను బాగా చదివించి వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా చూసుకోవాలన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అనంతరం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు అందించారు.. తదనంతరం నేటి ఆడపిల్ల రేపటి అమ్మ అనే బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు... కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ , పిసి పి ఎన్ డి టి నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, డెమో ప్రమీల తదితరులు పాల్గొన్నారు..

## నేను లోకల్.. నన్ను ఎవరు ఏమి చెయ్యలేరు..!?

- : మేము తలుచుకుంటే మీరూ..!?
- : గోకుల్ అత్మగౌరవ యాత్ర
- : అడ్డుకున్న పోలీసులు
- : రోడ్డుపై బైటాయించిన గోకుల్

2లో



**నంద్యాల, జనవరి 24,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల పట్టణంలో వైసిపి పార్టి ఒక్క సారిగా అసంతృప్తిల జాలలు భంగుమన్నాయి. నిన్న మొన్నటి వరకు అమరావతిలో చిక్రము తిప్పిన అసమ్మతి నేతలు ఒక్క సారిగా హెడ క్యాటరు నంద్యాలకు రావడవతో సీన్ మారిపోయింది. తాము లోకల్ మంటు నంద్యాలను స్థానికేతరులనుండి కాపాడుకుందామని గోకుల్ పిలుపు నివ్వడముతో ఒక్క సారిగా నంద్యాలో సీనప్ మారి టెక్షన్ వాతావరణమునెలకొంది, అత్మగౌరవ యాత్రము పేరుతో సా ్ధనిక ప్రదమ నంది నుండి యాత్ర చేయడానికిగోకుల్ మంళవారము పిలుపు నిచ్చాడు దీనితో నంద్యామల నలుమూల నుండిజనం బారిగే తరలిరాడము జరిగింది. ఇదే సమయం స్థానిక యంయల్ఎ కార్యాలయంల నుండి ఒక ప్రకటన కూడా వెలువడింది. వైసిపి నుండి ఎవరు ఎలాంటి ర్యాలీలు యాత్రలు చేయడము లేదని ప్రకటన మీడియా ద్వారా విడుదుల చేయడము జరిగింది. దీనితో నంద్యాలలో ఒక్క సారిగా టెక్షన్ టెక్షన్ వాతావరణము అలుముకుంది. ఇలాంటి సమయంలో గోకుల్ ఉదయం 10గంటలకు ప్రదమ నంది దేవస్థానము నుండి అత్మగౌరవ యాత్రము బారీ జన సమూహముతో చేపట్టా ్టరు. దీనితో ఒక్క సారిగా అక్కడకు పోలీసులు రంగ ప్రవేషము చేశారు యాత్రకు అనుమతి లేదని నివారించారు కాసేపు పోలీసులకు గోకుల్‌కు వాదోపవాదాలు జరిగాయి.

## అఖీలప్రియ అబండాలు వేయడం సరైంది కాదు..

- అఖీల ప్రియవి సీజన్ రాజకీయాలు
- మైనర్ బాలిక ఆత్మహత్యపై వాస్తవాలు మాట్లాడండి



**నంద్యాల క్రైం, జనవరి 24, ప్రభాతవార్తః** పాండురంగాపురం తన వెంచర్‌లో జరిగిన మైనర్ బాలిక ఆత్మహత్యపై మాజీ మంత్రి అఖీల ప్రియ అబండాలు వేయడం సరైందని కాదని వాస్తవాలు మాట్లాడాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అనారు. బుధవారం పద్మావతీనగర్‌లోని తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ మాపై ఆరోపణలు చేయడం ఆమె హబిగా పెట్టుకుందని విమర్శించారు. మైనర్ బాలిక తండ్రి ఏడు సంవత ్సరాల నుండి మావద్ద పనిచేస్తున్నారని ఆయన ఇద్దరు కూతుళ్ల క్రిస్మస్ పండుగ అని ఊరికి వెళ్లారు. తిరిగి పాండురంగాపురం వచ్చారు. యేసేపుభార్య పనిబడి ఊరికెళ్లారు. మైనర్ బాలిక ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకుంది. ఈవిషయాన్ని వెంచర్‌లో పనిచేసే దివాకర్, వెంకటేశ్వర్లు తండ్రితో చెప్పారు. సంఘటనపై మాదృష్టికి వచ్చింది. తాలూక సిఐ దస్తగిరిబాబుకు సమాచారం ఇచ్చాం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సమగ్ర విచారణ చేపట్టాలని వారికి చెప్పడం జరిగిందన్నారు. అంతటితో ఊరుకోకుండా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి ఫోన్‌లో ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని చెప్పానని తెలిపారు. మాజీ మంత్రి మైనర్ బాలిక ఆత్మహత ్యపై అనేక ఆరోపణలు మాపై చేస్తుందని ఆమెకు తగదన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్దమ న్నారు. అధికార దాహంతో మాపై దారుణమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆమెకు తెలుసన్నారు. శిల్పా కుటుంబం రాజకీయ చరిత్రలో ఎస్సీ కుటుంబాలకు చెందిన వారిని ఎంతో దగ్గరకు తీశామని అనాడు ఎస్సీలంటే దగ్గరకు రాన్వివని రోజులన్నారు. ఎస్సీ కుటుంబాలను మా కుటుంబ సభ్యుల సంఖ్యలో చేర ్చకున్నామన్నారు. తెదేపా నాయకుల మాదిరి ఎస్సీలను హత్యలు చేయించడం మా హాబి కాదని తెలిపారు. అధికారదాహంతో అఖీలప్రియ ఇష్టాను సారంగా విమర్శలు చేస్తున్నారని చీమకు కూడ హానిచేయని కుటుంబం మాది అన్నారు. ఆమె సా ్వతాహాగా ఎన్నికల్లో నిలబడి గెలిచేదిలేదని తల్లిదండ్రులు మరణిస్తే మంత్రి పదవి పొందిన ఆమె కుటిల రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ఉట్టికేక్కలేనమ్మ స్వరా ్గనికి వెళ్లుతుందంటా అనే సామెతను విసిరారు. శిల్పాకుటుంబం హత్యలకు, కుళ్లు, కుతంత్ర రాజకీయాలకు అమడదూరమని నైతిక విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మహానంది, బండిఆత్మకూరు మండల వైసీపీ నాయకులు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం వైసిపి టికెట్‌పై.. ఆశావాహుల కలనెరవేరేనా...!

- : నియోజకవర్గ ప్రజలో నానుతున్న పలువురు ముఖ్యనేతల పేర్లు
- : వారసులకు అవకాశం ఇస్తే శిల్పా కార్తీక్‌రెడ్డికి టికెట్ దక్కేనా..
- : నాకు కాదని మరెవరులేరంటూ.. ధీమ వ్యక్తం చేస్తున్న ఎంఎల్ఏ శిల్పా
- : టికెట్ రేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, బుడ్డా శేషిరెడ్డి, అటవీశాఖ ఉద్యోగి శివనాగయ్య
- : ఐప్యాక్ సర్వేల ద్వారా ఎంఎల్ఏ టికెట్ ఎవరికి వరించేను
- : త్వరలోనే తేలనున్న నేతల రాజకీయ భవిష్యత్

**రాష్ట్రంలో వైసిపి టికెట్‌లపై సిట్టింగ్ ఎంఎల్ఏలను చేర్పులు, మార్పులు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఇచ్చిన నియోజకవర్గాల ఇంచార్జీల జాబితాలో వైసిపి పార్టీ టికెట్ కోసం శ్రీశైలం నియోజకవర్గంలో ఆశావాహుల కల నేరవేరేనా.. నియోజకవర్గ ప్రజలో కొత్త వారికి అవకాశం ఇస్తున్నారా లేక మళ్లీ తిరిగి ప్రస్తుతం సిట్టింగ్ ఎంఎల్ఏనే టికెట్ వస్తుందా అనే చర్చ జోరుగా కొసాగుతుంది. ఈ నేపథ్యంలోనే మరో ఇద్దరు నేతలు శ్రీశైలం నియోకవర్గంపై టికెట్ కోసం రాష్ట్ర స్థాయిలో ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.**






**ఆత్మకూరు జనవరి24,ప్రభాతవార్త:** ఒకవైపు ఐప్యాక్‌సర్వేల ఆదారంగా ఎంఎల్ఏ టికెట్ ఎవరికి వరిస్తుందో అనే అంశం ఉత్కంఠగా నెలకొన్నప్పటికి మరో వైపు వైసిపి టికెట్ జాబితా విడుదల కోసం మరికొందరు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రస్తుతం స్థానిక ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ప్రజల కోసం అన్ని విదాలుగా రాజకీయంను కొనసాగిస్తూ ముందుకు వెళ్తూన్నారు. వైసిపి పార్టీ కార్యక్రమాలో చురుకుగా పాల్గోంటున్నారు. నియోజకవర్గంలో కార్తీక్ ప్రీమియర్ లీగ్ క్రీడలతో యువతను ఉత్సాహ పరుస్తూ శిల్పా కార్తీక్‌రెడ్డి రాజకీయాలను కొనసాగిస్తున్నారు. ఒకవేళ ఎంఎల్ఏ చక్రపాణ రెడ్డికి మళ్లీ టికెట్ అవకాశం పార్టీ ఆదిష్టానం ఆదిశిస్తే పోటీకి సిద్దంగా ఉన్నట్లు తెలస్తుంది. లేకపోతే ఆ స్థానంలో శిల్పా కార్తీక్‌రెడ్డికి వారసత్వం క్రింద టికెట్ ఇవ్వాలని పట్టుపట్టిన్నట్లు మరో సమాచారం. వీరితో పాటు మరో ఇద్దరు నేతలు శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డికి ఈ సారి జరగబోయో ఎన్నికలో టికెట్ ఇస్తామని ఇది వరకే రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీశైలం నియోజక వర్గంలోని ఆత్మకూరు పట్టణంలో గౌడ్ సెంటర్‌లో నిండు సభలో మాట ఇచ్చారు. మాటను నిలబెట్టు కునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బుడ్డా శేషారెడ్డికి వైసిపి టికెట్ ఇస్తారా లేదా అనే రాజకీయ చర్చ జోరుగా కొనసా గుతుంది. మరోవైపు శాఫ్ చైర్మన్‌గా...

2లో

# జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్

## : టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు

**కర్నూలు న్యూసిటి, జనవరి 24, ప్రభాతవార్తః** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు రాయలసీమ జిల్లాలు కర్నూలు, నంద్యాల, కడప, అనంతపురం, హిందూపురం పరిధిలోని 36 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టిడిపి నాయకులకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. శిక్షణకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజర య్యారని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు పేర్కొన్నారు. ఈసందర ్భంగా పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అకేపోగు ప్రభాకర్, నాగేంద్రకుమార్, అశోక్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఈరోజు ఇంత పటిష్టంగా ఉండానికి టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అనాడు గండిపేట పార్టీ కార్యాలయంలో పార్టీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు పార్టీ నాయకులు చేరువయ్యేలా శిక్షణ ఇప్పించడం జరిగింది. వారి తర్వాత నారా చంద్రబాబు నాయుడు మరింత మందికి పార్టీలో శిక్షణ ఇవ్వడం సాంకేతికపరమైన అంశాలు రాజకీయాలకు జోడించి అన్నివిధాల నాయకులను తయారుచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈశిక్షణ కార్యక్రమం ప్రధానంగా మూడు అంశాలపై ఉంటుందని ఇందులో ఓటర్ వెరిఫి కేషన్, బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ, కుటుంబ సాధికార సారధుల నియామకం వంటి అంశాలపై శిక్షణనివ్వడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుసరించి నటువంటి ప్రజావ్యతిరేక విధానాలు, రాజ్యాంగ వ్యతిరేక విధానాలు ప్రజల దృష్టికి తీసుకొని వెళ్లడం వంటి వాటిని శిక్షణలో వివరించడం జరిగిందన్నారు.



## చిలకలడోణలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

**-ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, జనవరి 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. గత రెండురోజుల క్రితం గ్రామానికి చెందిన కొంతమంది యువకులు గ్రామంలో తాగునీటి సమస ్యతీవ్రంగా ఉందని ఎమ్మిగనూరు-మంత్రాలయం జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచ్‌తో మాట్లా ్లడి తాగునీటి సమస్య వివరాలు తెలుసుకున్నారు. మంత్రాలయం ఎస్ఏపి పథకం నుండి గ్రామానికి తాగునీరు సరఫరా అవుతున్నట్లు అధికారులు ఎంఎల్ఏ దృష్టికి తెలియజేశారు. అయితే ఎస్ఏపి నీటికి వేసిన పైప్‌లైన్ పగిలిపోయి పెద్దఎత్తున నీరు లీకేజీ అవుతుండడంతో తాగునీరు సరఫరా కాలేదని తెలుసుకున్నారు. తక్షణమే పైప్‌లైన్ పనులు పూర్తిచేసి నీటి లీకేజీని సవరించి గ్రామ ప్రజలకు తాగునీరు సరఫరా చేయాలని ఎంఎల్ఏ అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఏ ఆదేశాల మేరకు అధికారులు, నాయకులు జెసిబితో పైప్‌లైన్ మరమ్మత్తు పనులు ప్రారంభించారు. త్వరలోనే పైప్‌లైన్ పనులు సరిచేసి గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీటిని సరఫరా చేస్తామని ఎంఎల్ఏ స్పష్టం చేశారు. తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పనులు ప్రారంభించడంతో గ్రామ ప్రజలు ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పాలకులకు ఓ న్యాయం.. సామాన్యులకు ఓ న్యాయమా..!

**- తెదేపా నాయకులు ఉమ్మి సలీం**



**ఆదోని, జనవరి 24, ప్రభాతవార్త** మండగిరి పంచాయతీలో గల సర్వేనంబర్ 66లో ఉన్న 38ఎకరాల సీలింగ్ భూమిని ఎంఎల్ఏ సాయిప్రసాద్‌రెడ్డి తన తనయుడు, తనయురాలిపై రిజిస్టర్ చేసుకున్నారని తెదేపా నాయకులు ఉమ్మి సలీం ఆరోపణ చేశారు. బుధవారం తన స్వగృహం ఉమ్మి ప్యాలెస్‌లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో సాయి లీలలు అంటూ గతంలో కేంద్ర ప్రభుత్వాలు ఇందిరాగాంధీ హయాంలో పెత్తందారులతో వేల ఎకరాలు ఉన్నాయని వాటిని బడుగు, బలహీన వర్గాలకు అందించాలనే ఆశయంతో నాడు సీలింగ్ భూము లను నిరుపేదలకు అందించడం జరిగిందన్నారు. కానీ నేటి పాలకులు ఆ భూములను పెరాలకు, పెరాలు ఆరాతీసి ఏదో ఓ మెలికతో ఆర్డర్లు తెప్పించి రిజిస్టర్ డాక్యుమెంట్ నం.5515/6 2010న తన వారసులపై సీలింగ్ భూమిని రిజిస్టర్ చేయించు కున్నారని వ్యాఖ్యానించారు. ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నం.29లో సుమారు

2లో

## క్రీడారంగంలో రాణిస్తే ఉజ్వల భవిషత్ : బైరెడ్డి సిద్దార్థరెడ్డి

**నందికొట్కూరు, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడారంగంలో రాణిస్తే ఉజ్వల భవిషత్ ఉంటుందని శాప్ చైర్మన్ మరియు యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి అన్నారు. బుధవారం స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నియోజ కవర్గ స్థాయి ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి కబడ్డీ, కోకో, క్రికెట్, బ్యాడ్మింటెన్, వాలీబాల్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతు క్రీడలను ప్రోత్సాహించేందుకు రూ.120 కోట్లు కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి అని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను వెలుగులోకి తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతోనే సి.యం.ఆడుదాం-ఆంధ్రా క్రీడలను గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను ప్రోత్సాహించే ందుకు ఇది చక్కటి అవకాశమన్నారు. అలాగే విద్యలో విప్లవాత్మకమైన తెచ్చిన ఘనత సి.యం.కే దక్కుతుందన్నారు. అన్ని వసతులు కల్పిస్తున్నందున యువత చక్కగా క్రీడారంగంలో రాణించి నియోజకవర్గానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని శాప్ చైర్మన్‌గా మీకు అన్ని విధాల అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గత పాలకులు చంద్రబాబు 9 ఏళ్ళ ఇండ్రిస్ట్రీ అనడమే కాని ప్రభుత్వ పాఠశాలలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తుంటే చూచి ఓర్వలేక పోతున్నాడని ఆయన విమర్శించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినీలకు ట్యాబ్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మిడుతూరు జడ్పీటిసి యుగంధర్‌రెడ్డి, మాజీ జడ్పటిసి పుల్యాల నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బిసి సమక్షంలో తెదేపాలో చేరిన బిసి కాలనీ యువత



**బనగానపల్లె రూరల్, జనవరి 24, ప్రభాతవార్త:** రాబయో ఎన్నికలు ఇంకా రెండున్నర నెలల సమయం మాత్రమే ఉండడంతో బనగానపల్లె నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. గత కొన్నాళ్లుగా మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి దూకుడుకు అధికార వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారు. గత మూడు నెలలుగా బాబుష్యూరిటి భవిష్యత్తు గార్యంటీ కార్యక్రంతో నియోజకవర్గం అంతటా చుట్టేసిన మాజీ ఎమ్మెల్యే బిసికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అలాగే గ్రామ గ్రామాన ఘనస్వాగతం పలుకుతున్నారు. ఇందులో భాగంగా గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అయా గ్రామాల్లో తాను చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తు తెదేపా అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలతో ప్రజల భవిష్యత్తుకు అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారు. 6 గ్యారెంటీ పథకాల గురి ంచి కలిగే ప్రయోజనాలు అన్నివర్గాల ప్రజలు వివరిస్తు అకటు ్టకుంటున్నారు. అంతేకాకుండా గత నాలుగున్నర సంవత ్సరాలుగా వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిన వైనాన్ని, సంక్షేమ పథకాల్లో వైకాపా నాయకుల జోక్యం, అక్రమ మైనింగ్ వ్యాపారాలు గురించి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తనా ్నరు. ఈక్రమంలో 2024 ఎన్నికల్లో బనగానపల్లె బిసి జనార్ధన్‌రెడ్డి గెలిచే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జగన్‌రెడ్డి పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర నిరాశ నిస్పహాలో ఉన్న యువత యువత తెదేపాతోనే తమ ఉజ్వల భవిష ్యతు సాధ్యమవుతుందని వారు భావిస్తున్నారు. దీంతో బనగానపల్లెలో బిసికి జైకొడుతున్నారు. ఇటీవలే బనగానపల్లె మండలం, కొలిమిగుండ్ల మండలాల్లో వరుసగా యువకులు బిసి సమక్షంలో తెదేపాలో చేరారు. తాజాగా బనగానపల్లె పట్టణంలో స్థానిక బిసి కాలనీకి చెందిన 30 కుటుంబాలకు చెందిన యువకులు అంబాపురం ధనుంజయయాదవ్ అధ్వర్యంలో తెదేపాలో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే బిసి జానార్ధన్‌రెడ్డి తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర ్భంగా బీసీ మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి రాగానే యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ప్రతినిరుద్యోగులకు యవగళం నిధి ద్వారా ప్రతినెల రూ.3 వేలు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు యువత మేల్కోవాలని, రాష్ట్ర భవిష్యత్తుకోసం, బనగానపల్లె ప్రజల జీవితాల్లో మార్పుకోసం యువత భవిత కోసం తెదేపాకు మద్దతు పలకాలని అరాచక వైకాపా పాలనకు ప్రజలు బుద్ధిచెప్పాలని మాజీ ఎమ్మెల్యే బిసి పిలుపునిచ్చారు.

## అసరా కాదు ఇది టోకరా - మాజీ ఎమ్మెల్యే బిసీ



**బనగానపల్లె రూరల్, జనవరి 24, ప్రభాతవార్తః** నా అక్కాచెల్లెమ్మలు అంటూ మహిళల మాంగాళ్యాలను తెచ్చిన అసమర్థ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం మండలంలోని ఎ ్రగుడి, గోవిందిన్నె గ్రామాల్లో మాజీ అధ్వర్యంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అయా గ్రామాలకు చేరుకోగానే తెదేపా, జనసేన కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ, పసుమ కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటి మంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్ధిపొందడం జరిగిందన్నారు. నాడు రాష్ట్రంలో కోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళలు వుంటే నేడు జగన్‌రెడ్డి పాలనలో 79 లక్షలకే కుదించారన్నారు. ఈరకంగా 35 లక్షల మందికి మొండిచేయి చూపించారని వైకాపా ప్రభుత్వంపై ధ్వజమెత్తా ్తరు. అలాగే మద్యం రేట్లను మూడురెట్లు పెంచి రూ.2 లక్షల కోట్ల విలువగల నాసిరకం మద్యం విక్రయించడం జరిగిందన్నారు. భార్యబిడ్డలు తినాల్సిన మందుబాబుల కష్టాజీతాన్ని మద్యపానం ద్వారా జగన్‌రెడ్డి దోచుకుతింటున్నారన్నారు. నాసిరకం మద్యంతో రాష్ట్రంలో లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారన్నారు. అందులో వేల మంది అకాల మృత్యువాత పడ్డారన్నారు. ఈనాసిరకం మద్యం ద్వారా మహిళల మాంగళ్యాలు మంటగలుపుతున్నారని జగన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వైకాపా అధికారం చేపట్టి 57 నెలల పాలనలో కొనితీనే ప్రతినిత్యావసర వస్తువుల ధరలు పెంచి ఒక్కొక్క కుటుంబంపై దాదాపు అధికంగా రూ.3లక్షల భారం మోపారన్నారు.జగన్ ఇచ్చిది కొంత దోచేది కొండంత అని ఏద్దేవా చేశారు. అదేవిధంగా టిడిపి హయాంలో ఇచ్చిన పెండ్లికానుక రద్దుచేసి పేదింటి అడబిడ్డలకు తీవ్ర అన్యాయం చేశారని తీవ్రంగా దుయ్యబట్టారు. మరోవైపు 2014 ఏప్రిల్ 1 నాటికి డ్వాక్రా సంఘాల ఎన్‌పిఎలు 10.33 శాతం ఉండగా 2019 ఏప్రిల్ 1 నాటికి 1.56 శాతానికి తగ్గించిన ఘనత చంద్రబాబునాయుడే అని కానీ జగన్‌రెడ్డి 18 శాతం అంటూ నిసిగ్గుగా రోతరాతలు రాయిస్తుంది వాస్తవం కాదా అని మాజీ ఎమ్మెల్యే బిసి ప్రశ్నించారు. ఈసందర ్భంగా ఎర్రగుడి, గోవిందిన్నె గ్రామాల్లో 2014 నుంచి 2019 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో లక్షల అభివృద్ధి లక్షల రైతు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ఈవైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో్ల అభివృద్ధి జరగకపోగా వెనక్కి పోయిందన అరోపించారు. ఈకార్యక్రమంలో తెదేపా జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బిసి కుటుంబాల అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నేను లోకల్..నన్ను ఎవరు ఏమి చెయ్యలేరు..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎట్టకేల ఉ గోకుల్ యాత్రను విరిమించి తన కార్యాలయం వద్ద రోడ్డు మీదనే నిరసన చేపట్టారు. దీనితో అక్కడ ఉద్రిక్త వాతావరము ఏర్పడింది. అనంతరము గోకుల్ మాట్లాడుతూ ఎంత కాలము ఈ స్థానికేతరుల పెత్తరము ఎందుకు భరించాలి. ఇక్కడ ఉన్న వారిని ఇండియా పాకిస్థాన్‌గా పోల్చిన భరించాల్సిందేనా? మా కార్యకర్తలకు బెరింపులు ఎందుకు మీ బెదిరింపుకు ఎందుకు భయ పడాలి నేను లోకల్ మీరు నాన్‌లోకల్ మీకు ఎందుకు మేము భయ పడాలి.మీరు ఫ్యాక్షన్ రాజకీయలు చేస్తే మేము ఎందుకు భరించాలి. అకాలం పోయింది.మీరేమి చేయగలరు మేము చేయాలనుకేంటే మీరు ఎక్కడ ఉంటారా తెలుసా? అంటు మీసము తిప్పితూ గోకుల్ సవాల్ విసిరారు. అందకు స్థానికేతరులను సాగనంపుదాము మన నంద్యాలను మనం కాపాడుకుందామని గోకుల్ పిలుపు నిచ్చారు. మీరు చేసే ల్యాండు మాఫీయా, హత్యలు, కబ్జలు ఎంత కాలము మేము భరించాలని విమర్శనాస్త్రలు సందించారు.

## పాలకులకు ఓ న్యాయం.. సామాన్యులకు ఓ న్యాయమా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** 15మంది దాకా బడుగు,బలహీన వర్గాల వారు సాగులో ఉన్నా నేటికీ వందల అర్జీలు ఇచ్చుకున్న అధికారులు పట్టాలు అందించలేదన్నారు. ఆదోనిలో పెత్తందార్లకు ఓ న్యాయం..సామాన్యులకు ఓన్యాయం..జరుగుతుందన్నారు. సీలింగ్ భూములు కొనడం,అమ్మడం తప్పు, ప్రజాక్షేత్రంలో పాలకులుగా ఉంటూ ఇలాంటి వాటిని అరికట్టేది పోయి వాళ్ల పేరుపైనే రిజిస్టర్లు చేసుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారన్నారు. ప్రస్తుతం ఈ భూమి మార్కెట్ వ్యాల్యూ విలువ అంచనా సుమారు రూ.50కోట్లకు పైగా పలుకుతుందంటే ఆదోని అభివృద్ది చెందడం దేవుడెరుగు,ఆదోని నేతలు మాత్రం కోట్లలో అభివృద్ది చెందారని ఇలాంటి వ్యవహారాలు బయటపడినప్పుడు ఇట్టే అర్థం అవుతుందన్నారు. మా తెదేపా,జనసేన కూటమి ప్రభుత్వం వచ్చే మూడు నెలల్లో ఏర్పాటు చేస్తున్నామని ఇలాంటి వారికి అడ్డుకట్ట వేసి బడుగు,బలహీన వర్గాలకు న్యాయం చేసి తీరుతామని తెలిపారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు సమీర్,హుసేని,సజ్జత్,శీను పాల్గొన్నారు.

## శ్రీశైలం వైసిపి టికెట్‌పై.. ఆశావాహుల కలనెరవేరేనా...!

**(మొదటి పేజీ తరువాయి ) :** బాధ్యతలు చేపట్టి రాజకీయాలలో యువకులకు నూతన ఉత్సహాను అందిస్తూ రాజకీయంలోనే తనదైన శైలిలో చక్రం తిప్పుకుంటూ ముందుకు వెళ్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ఈసారి జరగబోయో ఎన్నికలో శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏ అభ్యర్థిగా బరిలో నిలిచే విదంగా టికెట్ కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఎవరికి వారే టికెట్ ప్రయత్నాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో కొత్త తరహాల రాజకీయాలు నియోజకవర్గంలో మొదలైయ్యాయి. ఇదిలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ ఇంచార్జిలను కేటాయిస్తూ పార్టీ ఆదిష్టానం ఆదేశాల మేరకు నాయకత్వాలను కొనసాగిస్తుంది. ఉమ్మడి నంద్యాల కర్నూలు జిల్లాలో కొంత అసంతృప్తి ఉన్న నియోజక వర్గాలలో అక్కడక్కడ వైసిపి నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ నేతలకు టికెట్ ఇవ్వకపోతే వైసిపి పార్టీని వీడి మరో పార్టీ వైపు వెళ్లే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నప్పటికి శ్రీశైలం వైసిపి టికెట్ మల్లన్న సాక్షిగా ఈసారి ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అటవీశాఖలో రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్సు విభాగంలో పనిచేసి ప్రస్తుతం ఆత్మకూరు అటవీ డివిజన్‌లోని వెలుగోడు రేంజ్‌లో ఎఫ్ఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న శివనాగయ్య వైసిపి టికెట్ కోసం పోటీపడుతున్నట్లు సమాచారం. రాష్ట్ర రాజకీయాలలో శ్రీశైలం నియోజకవర్గం టికెట్‌పై నాయకులో, కార్యకర్తలో ఉత్కంఠ వాత వారణం నెలకొన్నప్పటికి పార్టీ ఆదిష్టానం ఏ ఆదినేతకు పట్టం కడుతుందో వేచి చూద్దాం.

## జయహో బిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**తుగ్గలి, జనవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో నేడు పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు జరుగనున్న జయహో బిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జయహో బిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు హాజరవుతారన్నారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,క్లస్టర్ బూత్ ఇంచార్ ్జలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి24, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదు వారంనాడు ఉదయం సాక్షిగణపతి స్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి.కాగా సా క్షిగణప తిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుపలో దాకాలతోనూ, హరిద్రోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## జిల్లా స్థాయి వకృత్వ పోటీలో మూడోస్థానంలో తేజస్విని

**గోనెగండ్ల జనవరి 24 ప్రభాతవార్త :** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి వకృత్వ పోటీలు నిర్వహించారు. గోనెగండ్ల ఏపీమోడల్ స్కూల్‌కు చెందిన ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని తేజస్విని మూడో స్థానంలో నిలిచి మొమెంటో మరియు ప్రశంసా పత్రం అందుకుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షహిన పర్వీన్ బుధవారం తెలిపారు.జిల్లా స్థాయిలో వకృత్వ పోటీలలో మూడో స్థానంలో నిలిచిన తేజస్విని జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదుగా మొమెంటో మరియు ప్రశంసా పత్రంను అందుకోవడం జరిగింది.జిల్లా స్థాయి బహుమతి పొందిన తేజస్వినిని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## డిపోలో ఘనంగా డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

ఫోటో నం. 24 ఆదోనిలీగల్ 02. వేడుకలు నిర్వహిస్తున్న డ్రైవర్లు

**ఆదోనిలీగల్, జనవరి24, ప్రభాతవార్త;** ఆదోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్ల దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్యారేజీలో అసిస్టెట్ ఇంజనీర్, మెకానికల్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో డ్రైవర్ దినోతసవ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఎం రఫిక్ పాల్గొని మాట్లాడారు. డ్రైవర్లు రోడ్డు సంకేతాలను గమనించాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్సనరు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కి.మీ. పాటిస్తూ ఇంధనం ఆదా చేయాలని, బస్సును ఏకాగ్రతతో నడుపుతూ ప్రయాణికులను వారివారి గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. ఈ సందర్భంగా గులాబీ పుష్పాలను ఒకరికొకరు పంచుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక ఇన్‌స్పెక్టర్‌లు, కంట్రోలర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మెకు దిగిన వైకెపి సిబ్బంది

-సెర్ప్ ఉద్యోగుల సమాఖ్య జెఏపి ఆధ్వర్యంలో కార్యాచరణ..

**వెల్దుర్తి, జనవరి24, ప్రభాతవార్త :** సెర్ప్ ఉద్యోగుల సమాఖ్య జెఏపి ఆధ్వర్యంలో వెల్దుర్తి మండల వైకెపి సిబ్బంది సమ్మెకు దిగారు.జిల్లాకేంద్రంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లో ఏర్పాటుచేసిన శిబిరంలో గత 2 రోజులుగా సమ్మెలో పాల్గొంటున్నారు.వైకెపి ఏపిఎం,సిసిలతో పాటు సిబ్బంది సైతం ఈ సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప ్త సమ్మెలో భాగంగా తామె ఈ సమ్మెలో పాల్గొన్నామన్నారు. గత 23 సంవత్సరాలుగా సెర్ప్ ఉద్యోగులుగా పనిచేస్తున్నామన్నారు.గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలు తీసుకుపోతున్నా పరిష్కారం కాలేదన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ,ఇపిఎఫ్‌ను 100 శాతం అమలుచేయాలని,పదవీవిరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైకెపి ఏపిఎం చంద్రశేఖర్,సిసిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరులో అహోబిలం పార్వేట ఉత్సవమూర్తులకు పూజలు



**ఆళ్లగడ్డ, జనవరి 24, ప్రభాతవార్తః** అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత ్సవం 9వ రోజు రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో ఉత్సవమూర్తులకు భక్తులు పూజలు నిర్వహించారు. బుధవారం గ్రామ సర ్పంచ్ పాణ్యం లక్ష్మీ, వైకాపా నాయకులు పాణ్యం నాగేష్ వారి తెరుపువద్ద ఉత్సవమూర్తులకు అర్చకులు భార్గవ్, నరసింహాలు ప్రతే ్యక పూజలు నిర్వహించి భక్తులకు శతగోపురం హారతి అందించారు. రుద్రవరం మండలంలో మొదటి విడతలో ఇదే మొదటి గ్రామం ఇక్కడ స్వామివారు మూడు రోజుల పాటు గ్రామస్థులచే పూజలు అందుకుంటారు. స్వామివారికి గ్రామంలోని జనసమూహం కలిసి భక్తిశ్రద్దలతో గజమాలలతో కాయకర్పూరంతో పూజకార్యక్రమం నిర్వహించారు. పూజారులు భక్తులకు హారతి అందించారు. ఈపూజా కార్యక్రమాల్లో వైసీపీ నాయకులు పాణ్యం చంద్ర, దూదేకుల రహిం, మాజీ సర్పంచ్ జయరాముడు, శూలం ప్రభాకర్, యాతం బాలయ్య, కె చెన్నయ్య, ఎన్ దస్తగిరి, పి రంగస్వామి, ఓబులపతి, హరినాథ్‌బాబు అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి24, ప్రభాతవార్త :** లోకకలా ్యణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభ్ద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుధువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ అధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం

- మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉండాలి



**నంద్యాల క్రైం, జనవరి 24, ప్రభాతవార్తః** ఐఎంఏ నంద్యాల పింక్ హెల్త్ అధ్వర ్యంలో బుధవారం స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో ఘనంగా బాలికల దినోత ్సవం నిర్వహించారు. ఈకార్య క్రామనికి ముఖ్య అతిథిగా సింగారెడ్డి నాగినిరెడ్డి పాల్గొని బాలికలు, యువతల కోసం నంద్యాల మిషన్ పింక్ హెల్త్ వాట్సాప్ హెల్ప్‌లైన సింగారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉండాలని కోరారు. తల్లిదండ్రులు, బాలికలు ఎంచుకున్న రంగంలో రాణించేలాగ ప్రొత్సహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డా. వసుధా, కార్యదర్శి డా.ఫనిల్‌కుమార్, డా.సహదేదు, డా.మధుసూధన్‌రావు, డా.మధుసూధన్‌రెడ్డి, డా.నాగమణి, డా.నర్మదా, డా.మాధవి, డా.కల్పన, డా.సరిత, డా.లలిత, డా.తనుజా, తదితర మహిళా వైద్యులు, ఆసుపత్రి ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజన విద్యార్థికి ఘోర రోడ్డు ప్రమాదం..!

: కుడికాలు విరిగి పక్కన పడిన వైనం

: ఆత్మకూరు నుంచి నాగలూటి గూడెం కు వెళుతుండగా ఘటన

: మెరుగైన చికిత్స కోసం కర్నూలుకి తరలింపు

: మతిస్థిమితం కోల్పోయిన విద్యార్థి నాగన్న



**ఆత్మకూరు, జనవరి 24 ప్రభాత వార్త :** ఆత్మకూరు మండల పరిధిలోని నాగలూటి చెంచు గిరిజన గూడెం కు చెందిన ఈదన్న, మంతమ్మ ల రెండవ కుమారుడు నాగన్న అనే 9వ తరగతి విద్యార్థి కొత్తపల్లి మండలం గోకవరం ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఆత్మకూరు నుంచి తమ గూడెం కు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా మార్గమధ్యలో కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఎస్. ఎస్ తాండా వద్ద ట్రాక్టర్ ఢీ కొని తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో విద్యార్థి నాగన్న కుడి కాలు వేరైంది. హుటాహుటిన క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ లో ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఘటనపై ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్‌వాడీల సమ్మె భవిష్యత్తు కార్మిక ఉద్యమాలకు దిక్సూచి

**దేవనకొండ, జనవరి 24, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ సమ్మె భవిష్యత్తు కార్మిక ఉద్యమాలకు దిక్సూచి అని సిపిఐ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,బి వీరశేఖర్‌లు అన్నారు. తమ హక్కుల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష కార్మిక సంఘాల నేతృత్వంలో చేపట్టిన 42రోజుల విరోచిత పోరాటం ద్వారా అంగన్‌వాడీలు చేసిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించడంతో సమ్మె విరమించారు. దేవనకొండలో అంగన్‌వాడీలు ఏఐటియుసి,సిఐటియు యూనియన్ల ఆద్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ కూడలి నందు ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,భారీఎత్తున బాణాసంచా కాల్చి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమం అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా లీడర్లు శ్రీదేవి,జ్యోతిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42రోజుల పాటు సమ్మెకు సహకరించిన అధికారులు, పాత్రికేయులు,వామపక్షాల కూటమికి,గర్భిణులు,బాలింతలు,ప్రజలకు విప్లవాభివందనాలు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘం నాయకులు విజయలక్ష్మి,మాబున్ని, సజీవమ్మ,నరసరావు, యూసుఫ్,అశోక్,బడేసాహెబ్, మహబూబ్ భాష,మాబులు,రవి,రాయుడు, లక్ష్మణస్వామి,శ్రీరంగడు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్లపై అవగాహన

**ఆస్పరి, జనవరి 24, ప్రభాతవార్త :** గ్రామాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాల కేంద్రాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని దీనిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సబ్‌రిజిస్టర్ జగదీష్‌శర్మ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో అక్నాలడ్జ్‌మెంట్ అప్‌డేట్, ఫీడింగ్,చెక్‌స్లిప్,రెగ్యులర్ నంబర్ కేటాయింపు,ఫోటోలు వేలిముద్రలు తీయడం,డాక్యుమెంట్ ప్రింటింగ్,స్కానింగ్,విక్రయ దస్తావేజు సెటిల్‌మెంట్,దాన విక్రయం,చెల్లింపు రశీదు,విభాగ పరిష్కారం,రిజిస్ట్రేషన్ రద్దు,మ్యానువల్ ఈసి,ఆన్‌లైన్ ఈసి,మార్కెట్ వ్యాలువేషన్ సర్టిఫికేట్ తదితర సేవలు రిజిస్ట్రేషన్ ద్వారా అందుతాయని వివరించారు. సబ్ రిజిస్టర్ డాక్యుమెంట్ సేవలను ఇక నుండి గ్రామీణ ప్రాంత ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసుకున్న సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు కొనసాగించేందుకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు లక్ష్మీనారాయణ రెడ్డి,పద్మావతి,పంచాయతీ కార్యదర్శులు చిన్న వెంకటేష్,రామ్మూర్తి,వీరేష్,నాగమణి,దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దేవర ఉత్సవాల్లో నేతల సందడి

:- వైభవంగా సుంకులమ్మ దేవర ఉత్సవం

**తుగ్గలి, జనవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాతన గ్రామంలో సుంకులమ్మ దేవర ఉత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండే భక్తులు ఇంటి నుంచే కుంభాలతో ఆలయాలకు వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. దేవర ఉత్సవాలకు ఆ గ్రామ టిడిపి నాయకుడు మనోహర్ చౌదరి,పాటిల్ గోవర్ధన్‌రెడ్డిల ఆహ్వానం మేరకు దేవర మహోత్సవానికి కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు,శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్రలు పాల్గొన్నారు. దేవర ఉత్సవాల్లో నేతల సందడితో టిడిపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం మరింత రెట్టింపు అయ్యింది. నాయకుల రాకతో ఎన్నికల సమరం మొదలయ్యిందంటూ పలువురు చర్చించుకున్నారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. వారి వెంట మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ప్రమోద్ కుమార్‌రెడ్డి,ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి,కారం భాస్కర్‌రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్‌రాముడు,మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు,జిల్లా ఎస్‌టి సెల్ నాయకుడు రాము నాయక్,చౌదరితో పాటు తెదేపా నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫోటోగ్రఫీ కాంపిటేషన్

**నంద్యాల విద్య, జనవరి 24, ప్రభాతవార్తః** గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఫోటోగ్రఫీ కాంపిటేషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా పర్యాటక ప్రాంతాలు. జిల్లా సంస్కృతిని ప్రతిబించే అంశాలను ప్రకృతిరమణీయతను ఒడిసిపట్టే ఛాయచిత్రాలు, మొబైల్ లేదా కెమెరాతో షూట్ చేసి గూగుల్ లింక్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ఈనెల 25 తేది సాయంత్రం వరకు తీసిన ఫోటోగ్రఫీ మాత్రమే పోటీకి అర్హత పొందుతాయన్నారు. పాతఫోటోలు అనుమతించబడవు. అత్యుత్తమ ఫోటోల ఎంపికలో క్రియేటివిటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. విజేతలకు రిపబ్లిక్ డే రోజు ప్రశంస పత్రం, నగదు బహుమతి జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అందజేస్తామని డిఇఓ తెలిపారు.

## జననాయక్ కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న బిరుదుపై హర్షం

**హొళగుంద, జనవరి 24, ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాల నేత,బీహార్ రాష్ట్ర మాజీ సిఎం జననాయక్ కర్పూరి ఠాకూర్‌కు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదును అందించడంపై హొళగుంద నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వెంకటేష్,చంద్రశేఖర్,రాఘవేంద్ర,సంజీవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా బీహార్ రాష్ట్ర సిఎంగా దేశ ప్రజలకు కర్పూరి ఠాకూర్ అందించిన సేవలను గుర్తించి ప్రధాని మోడీ,భారతదేశ ప్రభుత్వం భారతరత్న బిరుదును అందించడం సామాన్య విషయం కాదన్నారు. కర్పూరి ఠాకూర్ 1952 నుంచి 1988లో చనిపోయే వరకు 38సం॥లు ఎమ్మెల్యేగా ఎన్నుకోబడడం జరిగిందన్నారు. దేశంలో మొదటిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 1977-79 వరకు బీహార్ సిఎంగా పనిచేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ కాలంలోనే ఓబిసిలకు 26శాతం రిజర్వేషన్ అమలు పరిచి సామాజిక న్యాయం నినాదంతో పరిపాలన జరిపారన్నారు. ఆయన వేసిన బాటలోనే మండల కమీషన్ రిపోర్టు ఇవ్వడం,అదే రిజర్వేషన్ దేశవ్యాప్తంగా అమలు చేయడం జరిగిందన్నారు. పూర్వం నాయీబ్రాహ్మణులైన నంద రాజులు కూడా దేశాన్ని పరిపాలించడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ జననాయక్ కర్పూర ఠాకూర్‌కు భారతరత్న బిరుదు,ఆయన 100సం॥ల జయంతిని పురస్కరించుకుని 100రూపాయల నాణెం ముద్రించి నాయీబ్రాహ్మణులకు గౌరవం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు కుబేర,రవి,ప్రకాష్,శివ,ఎర్రిస్వామి,మంజునాథ్,ప్రసాద్,బాబు, గిరి, రవికాంత్ తదితరులున్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో బ్లడ్ డొనేషన్

**ఆదోని, జనవరి 24, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరులో స్థానిక సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆద్వర్యంలో న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్ ఆద్వర్యంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి వీరన్న,వైస్ ప్రిన్సిపల్ కె సుధాకర్‌రెడ్డిలు బ్లడ్ డొనేషన్ గురించి వివరించారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణదానం చేసిన వారవుతామన్నారు. కావున ప్రతిఒక్కరు రక్తదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఫార్మసీ ఎన్ఎస్ఎస్ పిఓయు రఘు,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు ప్రిన్సిపల్ నాగేష్‌లు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం

**దేవనకొండ, జనవరి 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని చాకలి వీధిలో బుధవారం జడ్పిటిసి కిట్టు,సిసిరోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ నిధుల ద్వారా సిసిరోడ్డు,డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. చాకలి వీధిలో సిసిరోడ్డు వేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కందనాతి రంగన్న,యూసుఫ్ భాష,మద్దిలేటి,రామాంజనేయులు,రంజాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలమ్మ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి

**ఆదోని రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :** వైసిపి ఎమ్మెల్యేలు,మంత్రులు వైఎస్ షర్మిలమ్మ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆలూరు శ్రీనిధి రాయల్,ఏపి సెక్రటరీ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దేవిశెట్టి వీరేష్ అన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి మంత్రులు,ఎమ్మెల్యేలు వైఎస్ షర్మిలమ్మ మాట్లాడిన మాటలు కాకుండ అనవసరమైన మాటలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వీలైతే షర్మిలమ్మ మాట్లాడిన మాటలకు సమాధానం ఇవ్వాలన్నారు. వైఎస్ షర్మిలమ్మ రాష్ట్ర ప్రజల కొరకు అడిగిన పోలవరం ప్రాజెక్టు మరియు రాష్ట్ర క్యాపిటల్ మరియు ప్రత్యేకహోదా,ప్రభుత్వ ఉద్యోగాలు మరియు సిపిఎస్ రద్దు,మద్యపాన నిషేదం,అక్రమ మైనింగ్,ఇసుక మాఫియా,కరెంటు బిల్లులు ఇలాంటి అనేక సమస్యలకు సమాధానం ఇవ్వాలని ఏదిపడితే అది మాట్లాడకండని హితవు పలికారు.

## ఆలూరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించండి

- ఆలూరు తాలుక వైసిపి సమన్వయకర్త విరుపాక్షి



**ఆలూరు, జనవరి 24, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌లను ఆలూరు తాలుక వైసిపి సమన్వయకర్త విరుపాక్షి కోరారు. బుధవారం కర్నూలులోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సృజన, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను నమ్మి ఆలూరు వైసిపి సమన్వయకర్తగా నియమించారని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండ నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈయన వెంట వైకాపా నాయకులు కుందనగుర్తి నాగప్ప,లోకనాథ్,వెంకటేష్ తదితరులున్నారు.

## నామమాత్రంగా రోడ్ల మరమ్మత్తులు



**కొత్తపల్లి, జనవరి24, ప్రభాతవార్త :** ఆత్మకూరు నుంచి సంగమేశ్వరం వెళ్లేదారి రోడ్డు మరమ్మత్తులు నామమాత్రంగా చేపట్టారు.గుంతలను వదిలి అక్కడక్కడ ప్యాచ్చీలు వేసుకుంటూ నామమాత్రంగా పనులు చేస్తున్నారు.బట్టువారిపల్లి శివపురం మధ్యలో గుంతల పక్కనే కొంత ప్యాచీచలు వేసి గుంతలు వదిలేశారు.పూర్తిస్థాయిలో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## తాండవ మల్లేశ్వరస్వామి ముగింపు ఉత్సవాలు



**కొత్తపల్లి, జనవరి24,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ పార్వతిదేవి సమేత తాండవ మల్లేశ్వరస్వామికి ఆలయ అర్చకులు మల్లిఖార్జున ఆచారి ఆధ్వర్యంలో ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.పం చహ్నిత బ్రహ్మోత్సవంలు సమాప్తం కావాడంతో శ్రీ పార్వతిదేవి సమేత తాండవ మల్లేశ్వరస్వామికి ఆలయ అర్చకులు జలాభిషేకం,కుంకుమార్చన,పుష్పార్చన విశేష పూజలు నిర్వహించి నైవేద్యాలతో 16 దినముల పండగ చేశారు.అనంతరం ప్రభోత్సవం,ఉద్వాసన, విసర్జనం జరిపినట్లు ఆలయ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాలి



**కర్నూలు విద్య, జనవరి 24, ప్రభాతవార్త:** ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌లను కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఇంచార్జీ డా.ఆదిమూలపు సతీష్‌లు కలిసి విన్నవించారు. ఈసందర్భంగా వారు జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలను జిల్లా కలెక్టరు, ఎస్పీలతో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, సతీష్‌లు చర్చించారు. నియోజకవర్గ కేంద్రాల్లో అవసరమైన పోలీస్ బందోబస్తుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆయన వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కలెక్టరు, ఎస్పీ కోరినట్లు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్‌లు తెలిపారు.

## అధికారులు సమన్వయంతో పనిచెయ్యండి



**క్రిష్ణగిరి, జనవరి24,ప్రభాతవార్త :** అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అబివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లాలని మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి సూచించారు. బుధవారం మండల కార్యలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో యం.పి.పి మాట్లాడుతూ అన్ని శాఖల అదికారులు సమన్వయం చేసుకొని ప్రజల సమస్యలను సత్వరంమే పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి విద్యను ప్రోత్సహించడానికి విద్యార్థులకు ట్యాబులను అందజేసి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ఎదుగేలా చేశామన్నారు.మండలాన్ని ఎమ్మెల్యేగారు చొరవ తీసుకొని మన మండలాన్ని కరువు మండలంగా తీసుకొని వచ్చారు. వేసుకున్న రైతులకు ఈ క్రాప్ బుకింగ్ లో ఉన్న వారి పంటలకు త్వరలోనే పంటనష్ట పరిహారం అందుతుందన్నారు.పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జిల నిర్మాణాలను త్వరలోనేపూర్తిచేస్తామన్నారు.గ్రామాల్లో రానున్న వేసవిని దృష్టి లో ఉంచుకొని ఎలాంటి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అదికారులకు సూచించారు.వైద్యశాఖ అదికారులు గ్రామంలో 104 వాహనాలను ప్రజలకు అందు బాటులో ఉంచి వైద్యసేవలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ యం.పి.డి.ఓ రామస్వామి,పంచాయితిరాజ్ ఏ.ఇ అబ్దుల్ వహీద్,వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,మండలస్థాయి అదికారులు,పంచాయితి సెక్రటరీలు,సర్పంచులు,యం.పి.టి.సి లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి పోటీల్లో సత్తా చాటిన గడివేముల మోడల్ స్కూల్ విద్యార్థులు



**గడివేముల, జనవరి24, ప్రభాతవార్త;** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌లో గడివేముల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీలు కల్లూరు విద్యార్థినీలతో తలపడి విజయం సాధించి ప్రథమ విజేతలుగా నిలిచారు. సీఎం జగన్‌మోహనొరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కబడ్డీ క్రీడా పోటీల్లో గడివేముల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీలు ప్రథమ విజేతగా నిలవడంతో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థినీలను పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, హెచ్‌ఎం శైలజ అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని, రానున్న రోజుల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

## సమ్మె విరమణ..విధుల్లోకి అంగన్‌వాడీలు..



**కోసిగి, జనవరి 24, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె విరమించిన నేపథ్యంలో కార్మిక సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను నిలిపేసారు.. కాగా గత 45 రోజులుగా న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేస్తున్న అంగన్‌వాడీల దీక్షల పట్ల ప్రభుత్వం ఎట్టికేలకు స్పందించింది.. దీంతో సిఐటియు రాష్ట్రనాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, కార్మిక సంఘాల నేతలతో ప్రభుత్వ ప్రతినిధులు జరిపిన చర్చలు సఫలం అయ్యాయి.. దీంతో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు విరమణ ఇచ్చి విధుల్లోకి చేరారు.... ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కృతజ్ఞత కార్యక్రమం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రాముడు, వీరష్, హెప్సిబారాణి, లూసమ్మ, వరలక్ష్మిలు మాట్లాడుతూ రాష్ట్రంలో 45 రోజులుగా అంగన్‌వాడీ మహిళలు చేసిన సమ్మె చారిత్రాత్మకమని అన్నారు.. సమ్మె ప్రారంభించిన నాటి నుండి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు, టెర్మినేట్ లెటర్లు, ఎస్మా చట్టం ప్రయోగించడం, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించినప్పటకీ, అనేక ఇబ్బందులను సైతం ఎదుర్కొని రాష్ట్రంలో అంగన్‌వాడీ మహిళలు పోరాడి విజయం సాధించారని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టుదలకు పోయి 45 రోజులు ఆడపడుచులను, చివరకు పండుగ దినాలలో కూడా రోడ్లపైనే కూర్చోబెట్టిందని విమర్శించారు.. జగనన్నకు చెబుదాం చలో విజయవాడకు వెళ్తున్న అంగన్‌వాడీల పట్ల దురుసుగా వ్యవహరించిన ప్రభుత్వ వైఖరిని ఖండించారు..అర్ధరాత్రి అంగన్‌వాడీ యూనియన్‌లతో చర్చించి సమస్యను పరిష్కరించడానికి స్వాగతించామన్నారు.. అంగన్‌శాడీ కార్యకర్తలకు ఇచ్చిన మాట ప్రకారం జీతాలు పెంచాలని, అంగీకరించిన అన్ని డిమాండ్లును తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసారు.. రాష్ట్రంలో అంగన్‌వాడీల సమ్మె ఇతర ఉద్యోగ కార్మికులకు, స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు.. అంగన్‌వాడీ యూనియన్‌ల సమ్మె విరమించిన నేపథ్యంలో వామపక్ష పార్టీలు తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను విరమించినట్లు తెలిపారు..అనంతరం పోరాటమే విజయానికి కారణమని, ఈ విజయానికి కారణమైన పలువురిని వారు గుర్తు చేసుకున్నారు..

## 800లీటర్ల నాటుసారా,బెల్లం ఊట ధ్వంసం

:- సిఐ హనుమంతప్ప



**ఆస్పరి, జనవరి 24,ప్రభాతవార్త** మండల పరిధిలోని కైరుప్పుల గ్రామంలో బుధవారం కార్డన్ సర్చ్ ఆపరేషన్ దాడుల్లో భాగంగా 800లీటర్ల నాటుసారా,బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సిఐ హనుమంతప్ప తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో కైరుప్పుల గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైరుప్పుల గ్రామ కొండల్లో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. గ్రామంలో రామాంజిని అనే వ్యక్తి ఇంటి వరండాలో 30మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నాటుసారా,మద్యం అక్రమ రవాణా చేస్తున్న సమయంలో ఎవరైనా చూస్తే 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎక్కడైనా నాటుసారా,బెల్టుషాపులు,పేకాట నిర్వహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో దేవనకొండ సిఐ శ్రీనివాసులు, ఆలూరు ఎస్ఐ ఓబులేషు,పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా 26న కబేళాలు, మాంసం దుకాణాలు మూసివేయాలి

**కర్నూలు మున్సిపల్, జనవరి 24, ప్రభాతవార్త:** ఇందుమూలంగా మాంసం అమ్మకం దారులకు జనవరి 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కర్నూలు నగరం నందు 26-01-2024 శుక్రవారం మాంసం అమ్మకాలు నిషేధించడమైందని అన్ని మాంసం దుకాణాలు మూసివేయాలని ఎక్కడా కూడ జంతువులను వధించరాదని హోటళ్లు, రెస్టారెంట్ల యందు మాంసం విక్రయించరాదని ఈనియమాలు అతిక్రమించడం చట్టరీత్యా నేరం. ఏవరైనా ఈనియమాలను అతిక్రమించినచో వారిపై భారీ జరిమాన విధించి వారియొక్క వ్యాపార లైసెన్స్‌ను రద్దుచేయడమే కాకుండా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుందని నగర పాలక సంస్థ ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు.

## కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో విఫలం

**దేవనకొండ, జనవరి 24,ప్రభాతవార్త :** ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ మండిపడ్డారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టి ఎంపిడిఓకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉపాధి లేక గత 12వారాలుగా చేసిన ఉపాధి పనులకు వేతనాలు రాక గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వలసల నేపథ్యంలో విద్యార్థిని,విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలుగుతుందని వెంటనే మండలంలో సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసే విషయంలో అధికారులకు చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. 12వారాలుగా ఉపాధి వేతనాలు ఇవ్వకుంటే కూలీలు ఏం తిని బ్రతకాలని వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం నేడు రేపు అంటూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. తక్షణమే ఉపాధి వేతనాలు కూలీల అకౌంట్లలో జమచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు బజార్,యూసుఫ్‌భాషా,బజారి,కెపి రాముడు,రామాంజనేయులు,రంగన్న,సిఐటియు మండల అధ్యక్ష,కార్యదర్శులు పాండు,అశోక్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డి రూ.50వేలు విరాళం



**పెద్దకడబూరు, జనవరి 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో కురువ సోదరులు ఏర్పాటు చేయనున్న శ్రీ భక్త కనకదాసు విగ్రహానికి టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి రూ.50,000 విరాళం ఇచ్చారు.బుధవారం తిక్కారెడ్డి తరుపున సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి,యువనాయకులు దివాకర్‌రెడ్డి చేతులమీదుగా టిడిపి నాయకులు వీరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కురువ సోదరులకు ఈ నగదును అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కురుబల విజ్ఞప్తి మేరకు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న భక్త కనకదాసు విగ్రహానికి తిక్కారెడ్డి ఆర్థిక సహాయం చేశారని భవిష్యత్‌లో కూడా కురువ సోదరులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డీలర్ నరసింహులు,చంద్ర,భద్రి,శివ,బ్రహ్మయ్య,కురువ నాగప్ప,లక్ష్మయ్య,సీతప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షల్లో శ్రీనవనంది విద్యార్థుల ప్రతిభ



**నందికొట్కూరు, జనవరి 24,ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన కర్నూలులోని ఐయాన్ డిజిటెల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అపుస్మా శాట్ ( సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) వారు నిర్వహించిన ప్రతిభా పోటీల్లో శ్రీనవనంది పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినీలు రాష్ట్రస్థాయి తృతీయ ర్యాంక్ సాధించినట్లుగా పాఠశాల చైర్మన్ బి.శ్రీధర్ తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ పోటీల్లో ఈ సంవత్సరంలో ఎస్.అర్షియా(5 వతరగతి), డి.రక్షిత(7వ తరగతి) మంచి ప్రతిభ చాటారన్నారు. ఈ నెల 27వ తేదీన విశాఖ పట్టణం నందు జరిగే అభినంధన సభలో ర్యాంకులు సాధించిన విద్యార్థినీలకు షీల్డ్, అభినంధన పత్రాలను అందజేస్తారని ఆయన తెలిపారు. చిన్నారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నరసప్ప, కో-ఆర్డినేటర్ డి.జిన్నా, ఉపాధ్యాయులు అభినంధించారు.

## చెక్‌పోస్ట్‌లో సిసికెమెరాల ఏర్పాటు



**మాధవరం(మంత్రాలయం), జనవరి 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌లో నూతన సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సిఐ ఎరిషావలి బుధవారం విలేకరులకు తెలిపారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాలుగు,ఐదు మెగాపిక్సల్ సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.వీటి పనితీరును స్థానిక పోలిస్ స్టేషన్‌లో పరిశీలించారు.ఈ సిసి కెమెరాల ఏర్పాటుతో కర్ణాటక నుండి వచ్చే అక్రమ వ్యాపారాలను అరికట్టవచ్చున్నారు.వీరివెంట ఎస్ఐ కిరణ్‌బాబు తదితరులు ఉన్నారు.

## రథోత్సవంపై ముగిసిన వివాదం..

:-యదావిధిగా గొల్ల ఇళ్ల నుండే కుంభం, కలశం ఊరేగింపు..

:-మఠం పీఠాధిపతితో పోలీసులు జరిపిన శాంతి చర్చలు సఫలం..



**అర్లబండ(కోసిగి), జనవరి 24, ప్రభాతవార్త :** గత కొద్ది రోజులుగా అర్లబండలోని అంబాభవాని రథోత్సవంపై మఠం పీఠాధిపతి, గ్రామ మేటీలైన గొల్ల కుటుంబాల మధ్య కొనసాగిన వివాదం పోలీసుల శాంతి చర్చలతో సఫలం అయ్యాయి..దీంతో యదావిధిగా గ్రామంలోని మేటీలైన గొల్ల ఇళ్ల నుండే పూర్ణకుంభం, కలశం ఊరేగింపుతో అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా సమర్పించే విధంగా పీఠాధిపతి అంగీకరించడంతో వివాదం ముగిసింది.. ప్రతి సంవత్సరం అర్లబండ గ్రామంలో జరిగే అంబాభవాని రథోత్సవంలో గ్రామంలోని మేటీలైన గొళ ఇండ్ల నుండే పూర్ణకుంభం, కలశం వచ్చిన తరువాతనే మఠం పీఠాధిపతి రథంలో కూర్చొని రథోత్సవం జరిపేవారు.. కాగా గత కొద్ది కాలంగా పీఠాధిపతికి గ్రామ మేటీలైన గొల్ల కుటుంబాలకు మధ్య వివాదం చెలరేగింది.. అంబాభవానికి సంబందించి అన్ని పనులు తనకు తెలుపకుండా మేటీలే సొంతంగా చేస్తున్నారని, ఇందులో భాగంగా తనకు తెలియకుండా రథశాల నుండి రథంను బయటికి తీసుకొచ్చారని పీఠాధిపతి ఆగ్రహించి రథోత్సవంలో మేటీలైన గొళ్ల కుటుంబాలు వద్దంటూ చెప్పడంతో అనాధిగా వస్తున్న ఆచారాన్ని ఎలా వద్దంటారంటూ గ్రామ మేటీలైన గొళ్ల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు.. దీంతో డిఎస్‌పీ సీతారామయ్య ఆదేశాల మేరకు సిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ సతీష్‌కుమార్ రెండు రోజుల పాటు పీఠాధిపతితో శాంతి చర్చలు జరిపారు..రథోత్సవంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శాంతియుతంగా పరిశీలించాలని ఎస్ఐ సతీష్‌కుమార్ పీఠాధిపతికి తెలియజేయడం జరిగింది.. దీంతో అంబాభవానికి ఎలాంటి అరిష్టం జరగకుండా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పీఠాధిపతి రథోత్సవం జరిపేందుకు సమ్మతించారు.. ఎట్టికేలకు ఈ నెల 25న రథోత్సవం జరుపుకునేలా పీఠాధిపతి అంగీకరించడం జరిగింది.. ఎప్పటిలాగే ఈ రథోత్సవం జరిగేలా చర్యలు తీసుకోవాలని పీఠాధిపతి సూచించడంతో ముదిరిన వివాదం ముగిసింది.. దీంతో మేటీలైన గొళ్ల కుటుంబాలు రథంను అలంకరించే పనుల్లో, పూజా కార్యక్రమాలో మునిగిపోయారు.. ఇందుకు సహకరించిన పీఠాధిపతికి, పోలీసులకు గ్రామ మేటీలు కృతజ్ఞతలు తెలిపారు.. ఏది ఏమైన గురువారం జరిగే అంబాభవాన్ని రథోత్సవం ఎప్పటిలాగే సజావుగా జరుగాయని తెలియడంతో ప్రజలు, దేవి భక్తులు కాస్తా ఊపిరి పీల్చుకున్నారు..

## ఆత్మకూరు మెప్మా కార్యాలయంలో అంతు చిక్కని అవినీతి మయం..

**ఆత్మకూరు జనవరి24,ప్రభాతవార్త:** పట్టణ పేదరిక నిర్మూలనతో మహిళలకు స్వయంగా ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా వైసిపి ప్రభుత్వం అన్ని విదాలుగా సహాయ సహకరాలు పొదుపు సంఘాలకు అందించడం జరుగుతుంది. అయితే ఆత్మకూరు మెప్మా కార్యాలయంలో అంతు చిక్కని అవినీతి మయంగా మారిందని చెప్పవచ్చు. చివరకు ప్రభుత్వ రంగ బ్యాంకరులకే చుక్కలు చూపిస్తున్న కొందరు అర్పీలు చేస్తున్న అవినీతి అక్రమాలపై ప్రత్యేక కథనం.. పట్టణంలో దాదాపుగా 1000గ్రూపులకు పైగా పొదుపు మహిళలు ఉన్నారు. మొత్తం 35ఎస్ఎల్ఎఫ్ గ్రూపులు ఉండగా అందులో 35మంది ఆర్పీలు విధులు నిర్వహిస్తున్నారు. కొందరికి గ్రూపులకు తగట్టుగానే వారి ఖాతాలలో జీతభత్యాలను చెల్లిస్తున్నారు. మరి కొందరికి పొదుపు గ్రూపులు తక్కువ ఉన్నాయంటూ తక్కువ జీతాలు చెల్లిస్తున్నారు. ఇదిలా ఉంటే ఒక బ్యాంకులో అప్పు ఉండగానే మరో బ్యాంకులో అప్పులు తీసుకుంటున్న నేపథ్యంలో చివరకు బ్యాంకు అధికారులను తపుప్దోవ పట్టించే విదంగా పొదుపు అర్పీలు చేస్తున్న తీరుపై కొందరు ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సినియర్, జూనియర్ గ్రూపులకు తేడా లేకుండా అన్ని గ్రూపులు సమానమే అంటూ లక్షలో రుణాలు ఇస్తున్న బ్యాంకు అధికారులకు చివరకు అప్పులే మిగిలిపోతున్నాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ఆత్మకూరు పట్టణంలో కొన్ని బ్యాంకులలో అప్పు ఉండగానే మరో బ్యాంకుల దగ్గరకు వెళ్లి కొత్త ఖాతాలతో రుణాలు పొందేందుకు అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మెప్మా కార్యాలయంలో ఒక్కొరికి రూ.25వేలు రుణాలు తీసుకున్నప్పటికి కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఇది వరకే రుణాలు ఉండడంతో మళ్లీ కొత్త బ్యాంకులలో రుణాలు ఇపి ప్పించడంతో ఒక్కొక్క గ్రూపు వద్ద రూ.4వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇలా బ్యాంకు అధికారుల పేర్లు చెప్పి అవినీతి కోసం ఆశపడే అర్పిలపై బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పలు సంఘాల మహిళలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు నంద్యాల్లో జయహో బీసీ సభ



**నంద్యాల విద్య, జనవరి 24, ప్రభాతవార్త:** రాబయే అసెంబ్లీ ఎన్నికలు దృష్టిలో వుంచుకొని టిడిపి పార్టీ గెలుపుకోసం బీసీ సాధికారిక సభను నేడు నంద్యాల్లో నిర్వహిస్తున్నట్లు నంద్యాల టిడిపి ఇంచార్జీ ఎన్‌డిఎం ఫరూక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీకి బీసీలే వెన్నముక అన్నారు. నేటి బిసి సభను జయప్రదం చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని ఆ కమిటీ ద్వారా ప్రతి గ్రామంలో నాయకులను తరలించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కమిటీలో రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు, రాష్ట్ర వాల్మీకి నాయకుడు బోయ రామకృష్ణ, మంజుల సుబ్బరాయుడు, తాటికొండ బుగ్గ రాముడు, రాష్ట్ర రజక సంఘం నాయకులు జిల్లెల శ్రీరాములు, ఉప్పరి సురేష్‌ల అధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామం లో టిడిపి నాయకులను, కార్యకర్తలను కలిసి జయహో బీసీ సభకు ఆహ్వానించారు. రాష్ట్రంల్లోను నంద్యాల్లోను టిడిపి పార్టీ గెలిస్తేనే తప్ప బిసిలకు సాధికారిత రాజ్యం రాదని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఈ కమిటీ సభ్యులకు గ్రామ నాయకులు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈనాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం బీసీలను జీరో చేసిందన్నారు. కేవలం పదవులను అలంకార ప్రాయంగా ఇచ్చి ఒక్కపైసా ఇవ్వలేదని ఆరోపించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ అసరా ద్వారా జీవనాభివృద్ధి

**ఆళ్లగడ్డ, జనవరి 24, ప్రభతావార్త:** ఆళ్లగడ్డ పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయ సచివాలయం, పెద్ద చింతకుంట సచివాలయ పరిదిలోఓని సంఘాలకు బుధవారం వైయస్ఆర్ అసరా 4వ విడత కౌన్సిలర్ల అధ్యక్షతన విడుదల చేశారు. ఎంపీడిఓ కార్యాలయ సచివాలయం, పెద్ద చింతకుంట సచివాలయాలకు సంబంధించిన కౌన్సిలర్లు గురుమూర్తి, మహబూబ్ బాష, వరప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ మహిళా పక్షపాతి మన జగనన్న ప్రభుత్వం అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు అనేక పథకాలు కేటాయించి వారిని లక్షాధికారులను చేయడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధృడసంకల్పమని వారు తెలిపారు. అనంతరం ఎంపీడిఓ కార్యాలయ సచివాలయానికి సంబంధించి 61 స్వయం సహాయ సంఘాలకు రూ.39.64 లక్షలు, పెద్ద చింత కుంట సచివాలయానికి సంబంధించి 73 సంఘాలకు రూ.39.17 లక్షలు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం పొదుపు మహిళలు వైయస్ఆర్ అసరా సంబరాల్లో భాగంగా కేక్ కట్‌చేసి ముఖమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కో-అప్షన్ మెంబరు నజీర్ బాష, వైసీపీ నాయకులు, మెప్మా సిఎంఎం శోభా, పిఓలు వెంకటసుబ్బయ్య, చంద్ర, విద్యాసాగర్, సమాఖ్య అర్పీలు, ఓబిలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైకాపాకు రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారు



**ఆలూరు, జనవరి 24,ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీకి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని ఆలూరు తాలుక తెదేపా యువ నాయకుడు అర్థగేరి రఘుప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు తెదేపా కార్యకర్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రఘుప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28న తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండకు వస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు పర్యటనకు నియోజకవర్గంలోని తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేయడం తధ్యమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు,ఆలూరులో ఎమ్మెల్యేగా కోట్ల సుజాతమ్మలు కచ్చితంగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆలూరు బస్టాండ్‌లో వాల్మీకులు చేపట్టిన దీక్షకు ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని వాల్మీకులు ఉద్యమాలు చేస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్‌యాదవ్,నాయకులు ఉగాది రాము,భాస్కర్,విష్ణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**పత్తికొండ, జనవరి 24,ప్రభాతవార్త :** క్రీడలు శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కబడ్డీ,వాలీబాల్,క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెటుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. ప్రతిఒక్కరు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల వైసిపి నాయకులు,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఐక్యతతోనే సమస్యలు సాధించాం



**కొత్తపల్లి, జనవరి24,ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎన్ని నిబందనలు విధించినప్పటికి వాటిని తట్టుకొని అంగన్వాడీలు ఐక్యతతో పట్టు సడలకుండా 42 రోజలపాటు సమ్మెచేయడం వలన సమస్యలు సాధించామని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు హరిత కొత్తపల్లి నాయకురాలు నాగమణి,రమణమ్మ,శ్రీదేవి అన్నారు.బుధవారం కొత్తపల్లి తాసీల్దార్ కార్యలయం ముందు కేక్ కట్ చేసి సంబారాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 42 రోజుల పాటు నిబందనలకు ఎదురోడ్డి అనేక రకాల ఒత్తిళ్లను తట్టుకొని అంగన్వాడీలు ఐక్యంగా పోరాటం నిర్వహించడానికి అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులు,ప్రజలు,ప్రజాసంఘాల నాయకులు,వామపక్ష పార్టీలు మా పోరాటానికి అన్ని రకాలుగా సహకరించారన్నారు.వారికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుచేయాలని లేని పక్షంలో మరో పోరాటం చేయుటానికైన సిద్దంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు వసంత,నాగమణి,రమణమ్మ,రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యంపై ఉక్కుపాదం మోపుతాం ; సీఐ గోపీచంద్



**ఆదోనిటౌన్, జనవరి24, ప్రభాత వార్త;** అక్రమంగా కర్ణాటక మద్యం తరలివెళ్లకుండా ఎప్పటికప్పుడు నిఘా ఉంచి ఉక్కుపాదం మోపుతామని టూటౌన్ సీఐ గోపీచంద్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న తిమ్మప్ప అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, 190 టెట్రా ప్యాకెట్లను, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ డీజీఎంకి పీడీఎస్‌ఓ నాయకుల సెగ



**ఆదోనిలీగల్, జనవరి24, ప్రభాతవార్త;** ఫీజుల చట్టం ప్రకారం ఫీజులు తీసుకోవాలని అడిగితే డీజీఎం నారాయణ ముఖం చాటేశారని పీడీఎస్‌ఓ జిల్లా కార్యదర్శి తిరుమలేష్, జిల్లా నాయకులు ఖాదర్‌బాషా, డివిజన్ కార్యదర్శి శివ అన్నారు. ఈ మేరకు బుధవారం పీడీఎస్ఓ ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులే కట్టించుకోవాలని నారాయణ జూనియర్ కళాశాల ముందు ధర్నా చేపట్టారు. అక్కడికి వచ్చిన నారాయణ విద్యాసంస్థల డీజీఎం గోవర్ధన్‌రెడ్డితో పీడీఎస్ఓ బృందం వాగ్వాదానికి దిగింది. దీంతో ఆయన ఏమీ మాట్లాడకుండా వెళ్లిపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం కింద ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులే తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ నాయకులు నవీన్, శివ, ప్రవీణ్, గోవిందు, సాయి పాల్గొన్నరు.

## అంగన్‌వాడీ రాష్ట్రనాయకురాలికి మాతృవియోగం



**వెల్దుర్తి, జనవరి24,ప్రభాతవార్త :** ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మకు మాతృవియోగం జరిగింది.చాలా కాలంగా అనారోగ్యంతో ఉన్న ఆమె తల్లి జంగం శివనాగమ్మ(88) మంగళవారం రాత్రి స్వగ్రామమైన వెల్దుర్తి మండలంలోని ఎస్.బోయినపల్లిలో కన్నుమూశారు.జంగం శివనాగమ్మకు ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.చిన్న కుమార్తె అయిన జె.లలితమ్మ అంగన్‌వాడీటీచర్‌గా గ్రామంలోనే పనిచేస్తూ రాష్ట్ర నాయకురాలిగా ఎదిగి ఎన్నో సేవలు అందిస్తూ తల్లికి చేదోడువాదోడుగా ఉండేది.దీంతో ఆమె తల్లి మరణవార్త విన్న రాష్ట్రనాయకులు,డోన్ సిడిపిఓ షంషాద్‌బేగం,సూపర్‌వైజర్‌లు శోభారాణి,పద్మావతమ్మ,కర్నూలు జిల్లా ఏఐటియుసి నాయకులు మునెప్ప,కామేశ్వరమ్మ,మండల ఎఐటియుసి నాయకులు మాధవస్వామి,మండలంలోని అంగన్‌వాడీటీచర్లు ,హెల్పర్లు బుధవారం బోయినపల్లి గ్రామానికి వెళ్లి ఆమె మాతృమూర్తి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.లలితమ్మకు ఆమె కుటుంబసభ్యులకు వారు ధైర్యం చెప్పారు.ఆ కుటుంబానికి తమ సంతాపాన్ని తెలియజేశారు.

**శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం**

**శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా-ఆంధ్రప్రదేశ్**

SRISAILA DEVASTHANAM

**ప్రకటన**

ఆర్.సి.నెం. SBMSD-ADMN0ACM/1/2024-ACMD(F1)-SBMSDLM తేది : 20.01.2024

శ్రీశైల దేవస్థానమునకు "కుటీర నిర్మాణ పథకము" క్రింద కాటేజీలు / గదులు నిర్మించిన దాతలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భముగా తేది : 01-03-2024 నుండి 11-03-2024 వరకు వసతి కావలసిన వారు తేది : 15-02-2024 లోపు ఈ కార్యాలయమునకు లిఖిత పూర్వకముగా లేఖలు పంపవలెను. తదుపరి వచ్చిన అభ్యర్థనలు పరిశీలించు అవకాశము ఉండదు మరియు అలాంటి దాతలకు వసతి గదులు కెటాయించుటకు వీలుకాదు. ఈ విషయములో దాతలు సహకరించవలసినదిగా కోరడమైనది.

**డి.పెద్దిరాజు**, యం.ఎ. డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం.

# అంబా భవాని అండ..రజితాద్రి కొండ..

- దేవి కరుణా కటాక్షం..నమ్మిన వారికి మోక్షం..
- నాటి అళ్ళేబండె.. నేటి అర్లబండ..
- నేడు వెండికొండపై ఘనంగా అంబా భవాని రథోత్సవం





**కోసిగి, జనవరి 24, ప్రభాతవార్త :** శరణం వేడిన భక్తులకు అభయం నొసిగి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అమ్మగా పేరొందిన శ్రీ అంబా భవాని రథోత్సవం ఈ నెల 25వ తేదిన కోసిగి మండలం అర్లబండలోని రజిత కొండలో ఘనంగా జరుగనుంది. భక్తులకు ఇలవేల్పుగా, నమ్మిన వారికి ఆరాధ్యదైవంగా వెలుగొందుతూ వెండి కొండపై కొలువైన అంబా భవాని ఉత్సవాలు గ్రామస్తులే కాక, నదీతీర ప్రాంతవాసులు, కర్నాటక, మహరాష్ట్ర రాష్ట్రాల ప్రజలు పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో వేడుకలు జరుపుకొంటూ తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. అమ్మవారికి అత్యంత ప్రియ భక్తుడైన మర్రిస్వామి తాత నేతృత్వంలో ఈ ఉత్సవాలను ప్రజలు జరుపుకుంటారు. అంబా భవాని ఉత్సవాలు గురించి గ్రామ పెద్దలు ఇలా తెలుపుతున్నారు...

పూర్వం కోసిగి మండల పరిదిలో గల వందగల్లు గ్రామ కొండల్లో తపస్సు చేసుకుంటున్న కృష్ణావదూత అనే భక్తుడికి అంబా భవాని కలలో కనిపించి అల్లంత దూరంలో కనిపించే వెండికొండపై తనను ప్రతిష్టించి పూజలు చేయాలని చెప్పింది. దీంతో కృష్ణావదూత దేవి సూచించిన కొండకు చేరుకొని అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించాడు. అప్పటి నుండి పూజలు చేస్తూ..అమ్మవారికి శాంతిని చేకూర్చే విధంగా అక్కడనే కొలువై ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగింది.. అప్పటి నుండి ఈ ప్రాంతానికి దానిని అల్లాబండ, అరళేబండ, అళ్లేబండ అని పిలుస్తూ కాలక్రమేణ అర్లబండగా మారినట్లు పెద్దలు తెలుపుతున్నారు. కొండపై అమ్మవారి కోసం దిగువ ప్రాంతంలో భక్తులు నివాసాలు ఏర్పరచుకోవడంతో అక్కడ గ్రామం ఏర్పడిందని, ఇదే అర్లబండ గ్రామం..ఈ గ్రామాన్ని అంబా భవాని నిత్యం కాపాడుతూ భక్తులను రక్షిస్తుందని అక్కడి వారి ప్రగాడ విశ్వాసం. ప్రతి సంవత్సరం పుష్యమాసం పౌర్ణమి పునర్వాస రోజున ఈ అమ్మవారికి రథోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. గ్రామం దిగువ భాగం నుండి కొండపైకి ప్రభుత్వం రోడ్డు సౌకర్యం కల్పించడంతో పిల్లలు, వృద్దులు వాహనాల్లో అమ్మవారి సన్నిదానంలోకి వెళ్లే అవకాశం కలిగింది. గతంలో ఈ గుడి చేరుకోవాలంటే దాదాపు 500మెట్లు ఎక్కి ఆయాస పడేవారు. అయితే ప్రస్తుతం రెండు వైపుల కొండపైకి రోడ్డు వేయడంతో భక్తులు సునాయసంగా కొండపైకి వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు అత్యధికంగా పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కావాలని ఆలయ పెద్దలు కోరారు. ఈ రథోత్సవం ప్రారంభంతోనే కొత్త ఏడాదిలో అన్ని చోట్ల రథోత్సవాలు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా అర్లబండ రథోత్సవం జరిగిన రెండవ రోజునే ఎమ్మిగనూరులోని నీలకంఠేశ్వర మహా రథోత్సవం జరగడం విశేషం.. ఈ సందర్బంగా మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, మాన్వి, రాయచూరు ఎంఎల్ఏలు పూజలలో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంతటి మహత్తు కలిగిన అంబా భవాని వెలసిన గ్రామం పేరు మీదనే అర్లబండ ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘంను(అర్లబండ సొసైటి)ని స్థాపించి రైతులకు సేవలను అందిస్తున్నారు.. ఈ రథోత్సవం సందర్బంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా ఎస్ఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కోసిగి సిఐ ప్రసాద్ తెలిపారు. కాగా ఈ ఉత్సవాలకు ఆర్‌టిసి ఆదోని డిపోనుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్‌టిసి అధికారులు తెలిపారు.

## నిరంకుశ పాలన సాగిస్తున్న బిజెపి




**ఆదోని రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :** దేశంలో బిజెపి పాలన అడుగడుగునా నిరంకుశత్వ పాలన సాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బి నీలకంఠప్ప మండిపడ్డారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రపై అసాం ప్రభుత్వ దాడిపై నిరంకుశత్వ పాలనకు అద్దం పడుతుందన్నారు. రాహుల్‌గాంధీ యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తున్నందున తట్టుకోలేక బిజెపి దాడులకు పాల్పడుతుందన్నారు. ఇలాంటి వికృత చేష్టలకు కాంగ్రెస్ పార్టీ బెదరదన్నారు. అస్సాం రాష్టంలో యాత్రను అడ్డుకోవడానికి బారికేడ్లు అడ్డం పెట్టి ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారన్నారు. ఈ దాడిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గాయాలయ్యాయన్నారు. వెంటనే అసాం రాష్ట ముఖ్యమంత్రి హేమంత్ శర్మ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీని దేశ ప్రధానిగా ప్రజలు చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు సాయినాథ్, యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్ I ధరఖాస్తు గడువు ఈనెల 28 వరకు పొడిగింపు

**నంద్యాల విద్య, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్టస్థాయిలో అత్యున్నత స్థాయి సర్వీసులైన గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఎపీపీఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే ధరఖాస్తుల స్వీకరణకు ఈనెల 28 వరకు గడువు పొడిగించినట్లు ఎపీపీఎస్సి అధికారులు తెలిపారు. కొత్త అభ్యర్థులు తొలుత ఏపీపీఎస్సి కమిషన్ వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఓటిపితో ధరకాస్తు చేసుకోవల్సి ఉంటుంది. రాష్టంలోని వివిధ విభాగాల్లో మొత్తం 81 గ్రూప్-1 పోస్టుల భర్తీకి అన్‌లైన్ ధరఖాస్తుల గడువు ఈనెల 21తో ముగిసింది. గ్రూప్-1 అశావహుల నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు ధరఖాస్తుల గడువును పెంచారు. గ్రూప్-1 ప్రిమిలినరీ పరీక్ష అబ్జెక్టివ్ తరహాలో మార్చి 17న అఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్-1 విభాగంలో 9 డిప్యూటి కలెక్టర్లు, 18 అసిస్టెంట్ టాక్స్ కమిషనర్ పోస్టులు, 26 డిప్యూటి పోలీస్‌సూపరింటెండెంట్‌లు, ఆర్డీఓలు, గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్లు వంటి పోస్టులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దేవర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి, జనవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాతన గ్రామంలో నిర్వహించిన సుంకులమ్మ ఊరి దేవర ఉత్సవాల్లో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పాల్గొన్నారు. సుంకులమ్మకు ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆ గ్రామ సర్పంచ్ రాచప్ప, స్థానిక వైసిపి నాయకుడు ఉమామహేశ్వరరెడ్డితో కలిసి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక వైసిపి నేతలు మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డిల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తేనేటి విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్‌పిటిసి జగన్నాథ్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ నాగభూషణంరెడ్డి, మండల కన్వినర్ జిట్టా నాగేష్, వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గుంత రఘుతో పాటు మరింతమంది వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి -ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, జనవరి 24, ప్రభాతవార్త:** క్రీడాకారులు మైదానంలో ఆడే సమయంలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ప్రారంభించారు. ముందుగా మంత్రాలయంకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంఎల్ఏకు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక హైస్కూల్ మైదానంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్టంలో చేయని విధంగా క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని రాష్టస్థాయిలో ఈ పోటీలను నిర్వహించడం గర్వకారణమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి రాష్టస్థాయిలో గుర్తించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో వ్యవహరించి క్రీడల్లో రాణించాలని ఆయన ఆకాక్షించారు. అనంతరం మంత్రాలయంలో నూతన తాగునీటి బోరును ప్రారంభించారు. రాఘవేంద్రపురంలో నూతనంగా వేస్తున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. సిసిరోడ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, సర్పంచ్ భీమయ్య, ఉప సర్పంచ్ పరమేష్, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, నాయకులు జనార్దన్‌రెడ్డి, బొంబాయి శివ, శ్రీనివాసులు, ఎంపిడిఓ మణిమంజరి, ఎంఈఓలు మొయినుద్దీన్, రాఘన్న, ట్రాన్స్‌కో ఏఈ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పది రోజుల్లో కలెక్టరేట్ మరమ్మత్తులు పూర్తి చేయాలి - కలెక్టర్ డా.సృజన



**కర్నూలు, జనవరి 24, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మతులను పర్యవేక్షించారు. రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌ను వెంటనే పనులు పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. కలెక్టరేట్ కార్యాలయం లో సునయన ఆడిటోరియం నందు జరుగుతున్న మరమ్మత్తుల పనులను నిశితంగా పరిశీలించారు, ఏ.వో.కార్యాలయ గదులు మరియు అన్ని సెక్షన్ల గదులలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. మరమ్మతులకు ఇచ్చిన సమయం పూర్తి కావస్తున్న పనులు మందకొడిగా సాగుతున్న విషయాన్ని గ్రహించిన కలెక్టర్ అవసరమైతే ఇంకా ఎక్కువ సంఖ్యలో పని వారిని తీసుకుని వచ్చి కేవలం పది రోజులలో అప్పగించిన పనులు అన్నీయు పూర్తి చేయాలని, ప్రతిరోజు జరుగుతున్న పనులు మరియు పూర్తి అయిన పనుల వివరాలు తెలియజేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. మధుసూదన్ రావు , రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ , కలెక్టరేట్ ఏ.వో. శ్రీనాథ్ , కాంట్రాక్టర్, రోడ్లు భవనాల శాఖ ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు...

## శ్రీశైలంలో బాబు ష్యూరిటి భవిషత్తుకు గ్యారెంటి



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి24, ప్రభాతవార్త :** శ్రీశైలం నియేజకవర్గం మాజీ ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి శ్రీశైలంలో రెండవ రోజు బాబు ష్యూరిటి భవిషత్తు గ్యారెంటి అనే కార్యక్రమంలో వెలమసత్రం ఏరియాలో కలియతిరిగారు. ఇంటిఇంటికి వెళ్లి ప్రజలను పలుకరించి వివరాలు వెల్లడిపరిచారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఆదికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పేదలకు అండగా ఉండే పార్టిని ఆదరించాలని వారు తెలిపారు. ఈ కార్యరకమంలో శ్రీశైలం టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి పాల్గోన్నారు.

## రెవెన్యూ కార్యాలయ సిబ్బంది.. జగనన్న కాలనీలో ఎన్ని పట్టాలైనా తీసుకోవచ్చా..?



**పత్తికొండ, జనవరి 24, ప్రభాతవార్త :** రెవెన్యూ కార్యాలయ సిబ్బంది జగనన్న కాలనీలో ఎన్ని పట్టాలైనా తీసుకోవచ్చా అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జగనన్న లేఔట్‌లో 130/3 సర్వేనంబర్‌లో పేర్లు లేకున్నా అక్రమ కట్టడాలు, బోగస్ పట్టాలు, బినామీ పట్టాలు ఎలాంటి అనుమతులు లేకుండా కట్టడాలు కడుతున్నారన్నారు. రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే వారికి ఎలాంటి పట్టా లేకున్నా నిర్మాణాలు చేపడుతునట్లు తెలుస్తుంది. ఒకే కుటుంబంలో నాలుగైదు పట్టాలు బినామీ పేర్లతో పొంది సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. జగనన్న నవరత్నాలలో నిజమైన పేదవారికి పట్టాలు ఇవ్వకుండ బినామీ పేర్లతో పట్టాలు చేయించుకుని జగనన్న కాలనీ అమ్మకానికి మొదలు పెట్టారని విమర్శించారు. జగనన్న కాలనీలో స్థానికులకు పట్టాలు ఇవ్వకుండ ఇతరులకు పట్టాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలను రెవెన్యూ అధికారులు తేలికగా తీసుకుని లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. జగనన్న కాలనీలు ఎప్పుడు తయారవుతాయి..లబ్దిదారులు ఎప్పుడు ఇళ్లలోకి వెళుతారు..ఎప్పుడు అభివృద్ధి చెందుతాయో..ఎప్పుడు పేదవారికి ఇంటి తాళం ఇస్తారో..సమాధానం లేని ప్రశ్నలు ఎన్నో ఉన్నాయి. రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తే భూములు, పట్టాలు ఎన్నైనా పొందొచ్చా అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## బిసిలను అనగతొక్కిన ఏకైక పార్టి వైసిపి-రామకృష్ణ



**కోవెలకుంట్ల, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్టంలో వైసిపి అదికారము చేపట్టిన పిదప బిసిలను అన్ని విదాలుగా అనచివేసిందని తెలుగు దేశం పార్టి రాష్ట కార్యదరి ్శ రామకృష్ణ అన్నారు. బుదవారము స్థానికయ తెలుగు దేశం పార్టి కార్యాలయం జయహో బిసి సదస్సు కార్యక్రమము డాక్టరు మల్లికార్జున అద్యక్షుత నిర్వహించారు. ఈసందర ్భముగా రాష్ట కార్యదరి ్శ రామకృష్ణా మాట్లాడుతూ గత తెలుగు దేశం ప్రభుత్వం హాయాంలో బిసిలుఎంతో మేలు పొందారని అలాంటిది వైసిపి ప్రభుత్వం అదికారములోకి వచ్చిన వెంటనే బిసిలను అనచివేసిందన్నారు. రాష్టంలో 5 కార్పరేషన్‌లు ఏర్పాటు చేశారు కాని ఒక్క పైసా కూడా నిదులు విడుదల కాలేదన్నారు. ఈ ప్రభుత్వం హాయంలో 74మంది బిసి నాయకులను హత్య చేయించారని చెప్పారు. అలాగే గత తెలుగు దేశం హాయంలో బిసికు 34శాతం రిజర్వేషన్ ఉంటే జగన్‌దానికి 24శాబమతు కుదించారని చెప్పారు. అలాగే చంద్రబాబు హాయంలో 12200వేల కోట్లు బిసి కార్పరేషన్‌లకు నిదులు విడుదుల చేస్తే ఈయన ఒక్క పైసా కూడా విదిల్చయలేదనా ్నరు. అలాగే బిసిలకు తెలుగు దేశం రాజ్యాదికారము ఇస్తే ఇయన వచ్చిన పిదప వారిని రాజ్య హీనులుగా చేశారని అరోపించారు. అందుకే మనందరము ఒక్క తాటిపై నడిస్తే మళ్లి తెలుగు దేశము అదికారములోకి తెచ్చుకోవడానికి ఇక్కడ బిసి జనార్ధనరెడ్డి అదిక మెజార్టితో గెలిపించకుని మంత్రి చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల ప్రతినిధులు స్థానిక మండల పార్టి అద క్షులు మద్దిలేటి, సొదరదిన్నె బండ్ల దస్తగిరి ,నాయుడు, డాక్టరు పేరా శ్రీదరరెడ్డి గడ్డంనాగేశ్వరరెడ్డి గడ్డంరామకృష్ణారెడ్డి, బిజినవమేలు గజ్జలవుశేనయ్య, రాజశ్వేరమ్మ, తదితరులుయ పాల్గొన్నారు.

## గోనెగండ్ల గ్రామంలో వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యం - మాజీ ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల జనవరి 24 ప్రభాతవార్త :** గోనెగండ్ల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికి వరకు చేసిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట ఉపాధ్యక్షుడు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మూడోవరోజు బుధవారం మాజీ ఎమ్మెల్యే బీవీ గ్రామంలో పలు వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఏవీధికి వెళ్లిన అడుగడుగునా సమస్యలే ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు. సమస్యలతో గ్రామ ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. సీసీ రోడ్లు లేక, తాగేందుకు కనీసం తాగునీరు అందక గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు. సర్పంచ్ నిధులను వైసీపీ ప్రభుత్వం మళ్లించుకుని గోనెగండ్ల గ్రామానికి అన్యాయం చేసిందని మండిపడ్డారు. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు మంజూరైన ఇండ్లు నిర్మాణాలకు ఇప్పటి వైసీపీ ప్రభుత్వంలో హౌసింగ్ బిల్లు విడుదల చేయలేక ఇండ్లు నిర్మాణల వారికి చాల ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో జరిగిన అభివృద్ధి తప్పితే ఈ ఐదుళ్ల వైసీపీ ప్రభుత్వం హయంలో ఎలాంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. అలాగే టీడీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే శాశ్వత తాగునీటి పరిష్కరం చేయడంతో పాటు గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజి సమస్యలను పూర్తిగా చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, నూర అహ్మద్, టౌన్ అధ్యక్షుడు టి.రమేష్‌నాయుడు, భారతం రహంతుల్లా, ఫకృద్దిన్, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, రమేష్ ఆచారి, నాగన్న, శ్రీధర్‌నాయుడు, బేతాళ బడేసాహెబ్, మిన్నల్లా, ఐరన్‌బండ బాషా, ఉట్ల రంగస్వామి, నాగరాజు, మదీనా, శ్రీనివాసులు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 'వైసీపీ హాయాంలో పరిశ్రమలకు పెద్దపీట ..'

:- మాజీ ఎమ్మెల్యే బీసీ విమర్శలపై జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల ఫైర్



**కొలిమిగుండ్ల, జనవరి 24, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వ హాయాంలో ముఖ్యమంత్రి జగనన్న పరిశ్రమలకు పెద్దపీట వేస్తున్నారని, వైజాగ్‌లో అతి పెద్ద గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించి, ప్రపంచ దిగ్గజ కంపనీలను రప్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. బుధవారం కొలిమిగుండ్లలోని ఎర్రబోతుల కార్యాలయంలో జడ్పీచైర్మెన్ మాట్లాడుతూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి కొలిమిగుండ్ల పర్యటనలో బాగంగా రాష్టంలో పారిశ్రామిక వేత్తలను భయపెడుతున్నారని చేసిన విమర్శలను జడ్పీచైర్మెన్ తీవ్రంగా తప్పుబట్టారు. పరిశ్రమలను అడ్డుకునే నైజం రాష్ట స్థాయిలో చంద్రబాబుదైతే, బనగానపల్లెలో బీసీ జనార్ధనరెడ్డిదని విమర్శించారు. గతంలో బీసీ ఎమ్మెల్యేగా వున్న సమయంలో పెన్నా సిమెంట్ పరిశ్రమ ముడి సరుకును తరలించే రహదారిని పొక్లెయిన్‌తో నిర్ధాక్షిణంగా తవ్వి పరిశ్రమను భయపెట్టారని, తిరిగి వారి నుండి ముడుపులు అందగానే రహదారిని పునరుద్దరించిన ఘనత బీసీ జనార్ధనరెడ్డిదని విమర్శించారు. కొలిమిగుండ్ల మండలంలో ఏర్పాటైన రామ్‌కో సిమెంట్ పరిశ్రమ, అల్ట్రాటెక్ రెండవ ప్లాంట్ నిర్మాణం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో బహిరంగంగానే పరిశ్రమలకు వ్యతిరేకంగా మాట్లాడిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి, వారి అనుచరులదేనని అన్నారు. ఈ విషయం కొలిమిగుండ్ల మండల ప్రజలకందరికీ తెలిసిందేనని అన్నారు. పరిశ్రమలను అడ్డు కోవడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్న బీసీ పరిశ్రమల విషయంలో వైసీపీ ప్రభుత్వంపై విమరన్శిలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుందని ఎద్దేవా చేశారు. రాష్ట అభివృద్ధి కోస ం మనకున్న అతి పెద్ద తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చురుగ్గా పనులు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. 4పోర్టులు, 10ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని అన్నారు. ఇక హామీ ఇచ్చి నిరుద్యోగులను తెదేపా హాయాంలో నిలువునా ముంచారని, నిరుద్యోగం గురించి బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం వుందని జడ్పీ చైర్మెన్ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అదికారంలోకి రాగానే సచివాలయ వ్యవస్థ ఏర్పాటుచేసి లక్షల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, ప్రజల వద్దకు పాలన తీసుకవచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని జడ్పీచైర్మెన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, పేరం నందకిశోర్‌రెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, అబ్దులాపురం నారాయణరెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి, అంబటి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా కాదు.. ఇది టోకరా..!



**నందికొట్కూరుటౌన్, జనవరి24, ప్రభాతవార్త;** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చేది ఆసరా కాదని, ఇదొక పెద్ద టోకరా అని టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాటాల్డఉతూ డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటి మంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్ధి పొందారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ధి రూ.15 వేలకు తగ్గిపోయిందన్నారు. ఈ రకంగా 50 లక్షల మంది డ్వాక్రా మహిళలకు జగన్‌రెడ్డి టోకరా వేశరన్నినరు. నేడురాష్టంలో ఒక కోటి పద్నాలుగు లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే 79 లక్షలకే కుదించారన్నారు. ఈ రకంగా 35 లక్షల మందికి మొండి చేయి చూపారన్నారు. మద్యం ధరలు మూడు రెట్లు పెంచి రూ.2 లక్షల విలువ గల నాసిరకం మద్యం అమ్మారన్నారు. భార్యాబిడ్డలు తినాల్సిన మందు బాబుల కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్‌రెడ్డి దోచుకుతింటున్నారన్నారు. నాసిరకం మద్యంతో 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశాడన్నారు. అందులో 30 వేల మంది అకాల మృత్యువాత పడ్డారన్నారు. ఉచితంగా ఇల్లు ఇస్తామని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళనుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడన్నారు. సెంటు పట్టాలో ఇళ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేశాడన్నారు. టిడ్కో ఇల్లు లబ్దిదారులకు ఇవ్వలేదన్నారు. చంద్రన్న అధికారం లోకి వచ్చి ఉంటే మొదటి యేడాది నుంచే 3 వేల ఇళ్లు ఇచ్చి ఉండేవారన్ననరు. వాయిదాల వల్ల ఒక్కో అవ్వాతాత రూ.30 వేలునష్టపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు వేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## కౌలు రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు జనవరి24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం 2024 సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆవిష్కరణ చేశారు. కౌలు రైతులకు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఆం ప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ కౌలు రైతు సంఘం ఆద్వర్యంలో కౌలు రైతుల సమస్యలపై ఆందోళనలు నిర్వహించి వారి హక్కులను సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు నరసింహానాయక్, మాబాష, వీరన్న, సిఐటియు నాయకులు రామ్‌నాయక్, రణదీర్, సురేంద్ర, తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్యాపిలి జనవరి24(ప్రభాతవార్త):** ప్యాపిలి మండల పరిధిలోని చిగురుమాను దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని గార్లదిన్నె గ్రామానికి చెందిన మద్దిలేటి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. జీవనోపాధిలో భాగంగా చిగురుమాను వద్ద మేతకు గొర్రెలను తీసుకుని వచ్చి తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్ళుతుండగా ట్రాక్టరు డీకోందని, ప్రమాద స్థలంలోనే మద్దిలేటి మృతి చెందారని వివరించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 29న అళ్లగడ్డకు పిసిసి చీఫ్ షర్మిలా రాక



**కోవెలకుంట్ల, జనవరి 24, ప్రభాతవార్త :** నంద్యాలజిల్లా అళ్లగడ్డకు ఈ నెల 29న పిసిసిచీఫ్ వైయస్ షర్మిలా వస్తున్నట్లు బనగానపల్లె కాంగ్రెస్‌పార్టి కన్వినరు బాలుయాదవ్ చెప్పారు. బుదవారము సాయంత్రముఏ అయన కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లాడుతూ అళ్లగడ్డలో ఉన్న దివ్యాంగుల సమస్యలను తెలుసుకోవాడానికి పిసిసి చీఫ్ వైయస షర్మిలా వస్తున్నారని చెప్పారు. జిల్లా పర్యటలో బాగంగా అళ్లగడ్డకుదివ్యాంగు సమస్యలు తెలుసుకోని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకునివెల్లనున్నారు. గతంలో జగన పాదయాత్ర సమయంలోదివ్యాంగుల సమస్యలను విన్నాను కన్నాను అని వాటిని గాలికి వదలి వేశారని అ సమస్యల సాద కోసమే అమె ఈ సదస్సుకు హాజరు అవుతారని చెప్పారు.

## మద్యం మత్తులో సెక్యూర్టిపై దాడి-నలుగరికి గాయాలు



**నంద్యాల, జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి**

మద్యం మనిషి ఎన్ని విదాల కించపరుస్తుందంటే అ సమయం మద్యము సేవించిన వ్యక్తులు ఏమి చేస్తున్నారో ఏమి మాట్లాడుతున్నరో తెలియదు. అలాంటి సంఘన బుదవారము నంద్యాల ప్రభుత్వం అసుపత్రి చోటు చేసుకుంది . వివరాలోకి వెల్లితే బండి అత్మకూరు మండలంలోని నారాయనాపురము గ్రామానికి చెందిన మనుషులు అసుపత్రికి వచ్చారు బుదవారము ఉదయంయ కొందరు వ్యక్తులు మద్యం సేవించి మోటారు బైకుపై వచ్చారు బైకును అక్కడ కాదు మరో చోట పెట్టాలని సెక్యూర్టి చెప్పగా వారు మద్యం మత్తు నలుగరుసెక్యూర్టి సిబ్బందిపై దాడి చేసి గాయా పరచారు దీనితో అక్కడ ఉన్న పోలీసులు వారిపై కేసు నమోదు చేసి వారి కోసం గాలిస్తున్నారు.